సంఘీభావ సభను జయప్రదం చేయండి

కడప అర్బన్ : ప్రపంచ విప్లవకారుడు,యూత్ రోల్ మోడల్ చేగువేరా కుమార్తె అలైదా గువేరా, మనవరాలు ప్రొఫెసర్ ఎస్టేఫానియా గువేరా భారత పర్యటనలో భాగంగా సోమవారం విజయవాడలో నిర్వహించే క్యూబా సంఘీభావ సభకు హాజరవుతున్న సందర్భంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్ని, వీరనాల శివకుమార్ కోరారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం నాడు సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా చేగువేరా అనేక వీరోచిత పోరాటాలు సాగించాన్నారు. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా యువతలో చేగువేరా అంటే ఒక ఉత్తేజమని తెలిపారు. నేడు యువత చేగువేరా రోల్ మోడల్‌గా చూస్తున్నారని పేర్కొన్నారు. అటువంటి యోధుడి వారసురాలు చేగువేరా కుమార్తె, మనవరాలు భారత పర్యటనలో భాగంగా మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు క్యూబా సంఘీభావ సభ ఉంటుందని తెలిపారు.

అదనపు ఆయకట్టును సృష్టించడమే లక్ష్యం

- రూ.12.10 కోట్లతో లీకేజీ పనులకు ప్రతిపాదనలు
- 80 జికెఎల్ఐ డ్రిప్ ఇరిగేషన్ సంపుల నిర్మాణం
- జిఎన్ఎస్ఎస్ పరిధిలోని ప్రాజెక్టుల్లో 48 టిఎంసిలు నిల్వ
- జిఎన్ఎస్ఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డి

ముఖాముఖి..

ప్రజాశక్తి -కడపప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని 15 సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో అదనపు ఆయకట్టును సాగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. రూ.400 కోట్లతో మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాల్లోని చిన్న, మధ్యతరహా, భారీ సాగు నీటి ప్రాజెక్టుల పరిధిలో తక్కువ వ్యయంతో కూడిన డిస్ట్రిబ్యూటరీ పనులు చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలపై దృష్టి సారించాం. జికెఎల్ఐ పరిధిలోని డ్రిప్ ఇరిగేషన్ పనుల్లో భాగంగా చేపట్టిన 900 సంపుల్లో 82 సంపుల నిర్మాణ పనుల పూర్తి చేశాం. అనంతరం ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్దదైన మొగమేరు అక్విడక్ట్‌ను పూర్తి చేయడంపై దృష్టి సారించామని గాలేరు- నగరి సుజల స్రవంతి పథకం సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎం. మల్లికార్జునరెడ్డిని ప్రజాశక్తి కలిసిన సందర్భంగా ముఖాముఖి. ...

ఉమ్మడి జిల్లాలోని అదనపు ఆయకట్టు వివరాలు తెలపండి?

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు ఎనిమిది లక్షల ఎకరాల ఆయ కట్టు అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే. రాష్ట్రప్రభుత్వం తక్కువ సమయంలో అత్యధికంగా అదనపు ఆయకట్టుకు నీరందించడంపై దృష్టి సారించింది. ఇందులోభాగంగా 2023 డిసెంబర్ నాటికి జిఎన్ఎస్ఎస్ పరిధి లోని సర్వరాయసాగర్, వామికొండ ప్రాజెక్టుల పరిధిలోని 35 వేల ఎకరా లకు సాగునీటిని అందించే దిశగా దృష్టి సారించింది.

జిఎన్ఎస్ఎస్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల వివరాలు?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో ఆరు చిన్న, మధ్యతరహా, భారీ సాగు నీటి ప్రాజెక్టులున్నాయి. ఇందులో ఒకటి భారీ, ఐదు మధ్య తరహా ప్రాజెక్టులున్నాయి. గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడి పాలెం, మైలవరం, సిబిఆర్ ప్రాజెక్టులున్నాయి.

ప్రాజెక్టుల నీటి నిల్వ పరిమాణమెంత?

జిఎన్ఎస్ఎస్ సాగునీటి ప్రాజెక్టులు 54.489 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రస్తుతం 48 టిఎంసిలు నిల్వ ఉన్నాయి.

డిస్ట్రిబ్యూటరీ పనుల వివరాలు తెలపండి?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో ఫేజ్-2లోని ప్యాకేజీ-1, ప్యాకేజీ-2, ప్యాకేజీ-3 పరిధిలోని గండికోట, సర్వరాయసాగర్, వామికొండ తదితర రిజర్వాయర్ల పరిధిలో 372 కిలోమీటర్ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ పనులకు రూ.400 కోట్ల వ్యయంతో మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని టెయి లెండ్ వరకు నీటిని అందించే అవకాశం ఉంది.

డిస్ట్రిబ్యూటరీల ద్వారా అదనపు ఆయకట్టు గురించి మాట్లాడండి?

జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ నిర్మాణాలకు రూ.200 నుంచి రూ.400 కోట్లు విడుదల చేస్తే జిల్లాలోని ఆరు లక్షల ఎకరాల్లో మూడు లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని అందిస్తాం. ఇందులో పులివెందుల నియోజకవర్గ పరిధిలోనే 1.66 లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉంది. మిగిలిన తెలుగుంగ ప్రాజెక్టుల పరిధిలో అదనపు ఆయకట్టు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. పులివెందుల పరిధిలోని 1.65 లక్షల ఎకరాల్లో 1.25 లక్షల ఎకరాలు మైక్రో ఇరిగేషన్ కింద అందుబాటులోకి వస్తుంది. ఈమేరకు ప్రాజెక్టుల వారీగా డిస్ట్రిబ్యూటరీ నిర్మాణ పనులపై సర్వే చేపట్టాల్సి ఉంది.

ఫేజ్-2లోని నాలుగవ ప్యాకేజీ గురించి వివరించండి?

జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2లోని నాలుగో ప్యాకేజీకి ఫారెస్టు సమస్య ఎదురవుతోంది.119 కిలోమీటర్ నుంచి 240 కిలోమీటర్ వరకు నాలుగో ప్యాకేజీ ఉంటోంది. ఇందుకు 2500-2800 ఎకరాలను సేకరించాల్సి ఉంది. ఇందుకుగానూ రూ.2,550 కోట్లు ఫారెస్టు డిపార్టుమెంట్‌కు చెల్లించాల్సి ఉంది.

సర్వరాయసాగర్ లీకేజీ పనుల సంగతేమిటి?

రూ.212 కోట్లతో సర్వరాయసాగర్ ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలిచాం. ఇందులో లీకేజీ పనులకు సంబంధించి రూ.5.50 కోట్లు, వామి కొండ కింద రూ.6.6 కోట్ల వ్యయంతో కూడిన ప్రతి పాదనలు పంపించడమైంది. పాలనామోదం లభించింది. టెండర్లు పిలవడమే ఆలస్యం. రిజర్వాయర్ కట్ట కిందిభాగంలో నీటి లీకేజీ గురించి నీటి లీకేజీని అరికట్టడానికి అత్యాధునిక సాంకేతికతతో గ్రౌటింగ్ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

మైక్రో ఇరిగేషన్ పనుల తీరుతెన్నుల గురించి వివరించండి?

రూ.1260 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టడమైంది. జికెఎల్ఐ పరిధిలోని 800 సంపుల్లో ఇప్పటికి 120 సంపులు పూర్తి చేయడమైంది. మిగిలిన నిర్మాణాలను పూర్తి చేయడంపై దృష్టి సారించాం. ఎల్ఎ సంబంధించిన సమస్య కొనసాగుతున్నందున ఆలస్యంగా సాగుతోంది. ఏదేమైనప్పటికీ సాధ్యమైన మేరకు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రాధా న్యత ఇచ్చాం.

మైలవరం రిజర్వాయర్ల కట్టల పునరుద్ధరణ ఎప్పుడో?

గతేడాది నవంబర్, డిసెంబర్ మాసాల్లో కురిసిన అధిక వర్షాలు ధాటికి పోటెత్తిన వరదల కారణంగా మైలవరం, చిత్రావతి రిజర్వాయర్ల కట్టలు కుంగిన మాట వాస్తవమే. వీటి పునరుద్ధరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. మైలవరం మరమ్మతులకు రూ.83 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. రాష్ట్రప్రభుత్వం నుంచి ఆమోదం లభించడమే ఆలస్యం.

కాలేటివాగు ప్రాజెక్టు పురోగతిని వివరించండి?

2023 మే నాటికి కాలేటివాగు పనుల్ని పూర్తి చేస్తాం. పిఎల్ఆర్ కాంట్రాక్టు సంస్థ రూ.50030 కోట్లతో టెండరును దక్కించుకుంది. రూ.4,300 కోట్ల పనుల్లో ఇప్పటి వరకు 20 శాతం పనులు చేపట్టింది. కడప జిల్లాలో 40 వేలు, అన్నమయ్య జిల్లాలో లక్ష ఎకరాలు, చిత్తూరు జిల్లాల్లో 1.50 లక్షల ఎకరాలు వెరసి 2.90 లక్షల ఎకరాల ఆయకట్టు అందుబాటులోకి రానుంది.

చిత్రావతి-ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల పురోగతి తెలపండి?

రూ.850 కోట్లతో చిత్రావతి- ఎర్రబలి ఎత్తిపోతల పనులు చేపట్టాం. రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోతల ద్వారా పంపింగ్ చేయాల్సి ఉంది. ఇందులో వేముల, వేంపల్లి ప్రాంతాల్లోని ఆరు చెరువులను నిం పాల్సి ఉంది. అనంతరం వేంపల్లిలోని గిడ్డంగివారి పల్లి చెరువును నీటిని సరఫరా చేయడం ద్వారా 10 వేల ఎకరాల అదనపు ఆయకట్టు లభించే అవకాశం ఉంది. ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల వల్ల యుసిఐఎల్ పరిధిలోని ఆరు నిర్వాసిత గ్రామాలకు శుద్ధ జలాన్ని అందిస్తాం.

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పురోగతి ఎలా ఉంది?

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పనుల్ని వేగవంతం చేశాం. సుమారు రూ.ఎనిమిది వేల కోట్లతో పనుల్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కడప జిల్లాలో రూ.500 కోట్లతో జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ విస్తరణ, రూ.650 కోట్లతో గండికోట లిఫ్టు స్కీమ్ పను లతోపాటు మరో రూ.350 కోట్లతో ఇతర పనుల్ని చేపట్టడం జరిగింది. ఈలెక్కన ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 75 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది.

ఇష్టారాజ్యంగా స్టాఫ్‌నర్స్ పోస్టింగులు

- 15 రోజుల గడువుకు తిలోదకాలు
- సెల్ మెస్సేజ్‌ల రూపంలో పోస్టుల భర్తీ
- నంద్యాల, చిత్తూరు జిల్లాల్లో గందరగోళం
- డిడి సంతకాలు లేకుండానే పోస్టింగ్స్?!

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో స్టాఫ్‌నర్స్, ఎంఎల్‌హెచ్‌పిల పోస్టింగ్స్ వ్యవహారం గుట్టు చప్పుడు గాకుండా సాగిపోతోంది. రాయలసీమ రీజియన్ జోన్ -4 పరిధిలో ఈనెల 17,18 తేదీల్లో 291 స్టాఫ్‌నర్స్ పోస్టులకు, 391 ఎంఎల్‌హెచ్‌పి పోస్టులకు కౌన్సెలింగ్ నడిచింది. ఆర్‌డి కార్యా లయం మొదటి విడతలో మిగిలిపోయిన పోస్టింగులకు రెండవ విడత కింద ఈనెల 21న 52 మంది, 28 ఎంఎల్‌హెచ్‌పి పోస్టు లకు కౌన్సెలింగ్ నిర్వహించింది. ఇందులో ఖాళీల జాబితాను నోటీస్‌లో పెట్టకుండా, సెల్ మెస్సేజ్‌ల రూపంలో ఉద్యోగార్థులకు సమాచారం పంపిస్తూ స్టాఫ్‌నర్స్ పోస్టింగ్స్ వ్యవహారం నడుస్తుండడంపై పెద్దఎత్తున విమర్శలు ఉన్నాయి. ఒకవేళ సెల్‌మెస్సేజ్ చూడని వారి పరిస్థితేమిటనే వాదన వినిపిస్తోంది. స్టాఫ్‌నర్స్, ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల కౌన్సిలింగ్ ముగిసిన అనంతరం మిగిలిపోయిన ఖాళీలకు 15 రోజుల తర్వాత కౌన్సెలింగ్‌కు పిలవాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. ఇటువంటి నిబంధన ఒకటి ఉందనే గైడ్‌లెన్స్ విస్మరించి ఇష్టా రాజ్యంగా పోస్టింగ్ వ్యవహారం సాగుతుండడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది. కౌన్సెలింగ్ ముగిసిన వారం రోజుల వ్యవధిలోనే భర్తీకి నోచని ఖాళీలను భర్తీ చేస్తుండడంపై విస్మయాన్ని కలిగిస్తోంది. 15 రోజుల గడువు ముగిసిన అనంతరం మొదటి విడత కౌన్సెలింగ్‌కు హాజరుకాని వారి పూర్తిస్థాయి వివరాలు అందు బాటులోకి వచ్చే అవకాశం ఉండడంతో ఉద్యోగార్థులకు ఖాళీల పట్ల స్పష్టత లభించ నుందనే వాదన వినిపిస్తోంది. రెండవ విడత కౌన్సిలింగ్‌లో ఉద్యోగార్థులకు తమకు అందుబాటులోని ఖాళీలను ఎంపిక చేసు కునే వెసులుబాటు లభించేది. కానీ ఆర్‌డి కార్యాలయం ఉన్నతాధికారుల ఆదేశాల పేరుతో స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీ వ్యవ హారాన్ని ఇష్టారాజ్యంగా నిర్వహిస్తుండడంపై విమర్శల వర్షం కురుస్తోంది. రెండవ విడత కౌన్సిలింగ్‌కు హాజరయ్యే ఉద్యోగార్థులు ఖాళీల వివ రాలు తెలియక పోవడంతో ఆప్షన్స్ ఎంపికలో గందరగోళం నెలకొంది. దీనికితోడు స్టాఫ్‌నర్స్ పోస్టింగ్స్ ఉత్తర్వులపై డిప్యూటీ డైరెక్టర్ సంతకం చేయాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. కానీ సూప రింటెం డెంట్ స్థాయి అధికారి సంతకాలతో పోస్టింగ్స్ వ్యవహారం సాగుతుండడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలాఉండగా ఖాళీల గుర్తింపలోనూ గందరగోళమే నడు స్తోందనే వాదన వినిపిస్తోంది. ఇందుకు ఉదా హరణ నంద్యాల జిల్లాలోని దీపకుంట, కొత్తబురుజు ప్రాంతాల్లో ఖాళీలు లేకపోయినప్ప టికీ ఖాళీలను చూపించి పోస్టింగ్ వ్యవహారం సాగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా స్టాఫ్‌నర్స్ పోస్టింగ్స్ వ్యవ హారంలో రిమ్స్‌లో పని చేస్తున్న ఓ యూనియన్ నాయకుని డిప్యూ టేషన్‌పై నియమించుకుని ఆయన పర్యవేక్షణలో సాగుతున్న స్టాఫ్ నర్స్ పోస్టింగ్ వ్యవ హారం పారదర్శకతను ప్రశ్నార్థకంగా మారు స్తో ందనే వాదన వినిపిస్తోంది. దీనిపై ఫోన్‌లో మెడికల్ అండ్ డైరెక్టర్ రామిరెడ్డిని సంప్రదించగా గైర్హాజరీ పోస్టులను భర్తీ చేసుకునే అవకాశం ఉందని, కానీ నోటీస్‌బోర్డులో ఖాళీల వివరాలను విడుదల చేయాలని, డిప్యూటీ డైరెక్టర్ సంతకాలు చేయడం ప్రొసీజర్‌ను పాటించాలని పేర్కొనడం గమనార్హం.

కౌన్సెలింగ్‌కు హాజరైన స్టాఫ్‌నర్సులు (ఫైల్‌ఫోటో)

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పోస్టింగ్స్

జిల్లాలో స్టాఫ్‌నర్స్, ఎంఎల్‌హెచ్‌పి గైర్హాజరీలకు పోస్టింగ్స్ వ్యవహారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటున్నా.పోస్టింగ్స్ నియామకాల్లో పారదర్శకంగానే వ్యవహరిస్తున్నా.

- డాక్టర్ కోటేశ్వరి, ఆర్‌డి కార్యాలయ ఉన్నతాధికారి. కడప.

ప్రశాంతంగా కానిస్టేబుల్ అర్హత పరీక్ష

ప్రజాశక్తి - కడప అర్బన్ / చాపాడు

జిల్లాలో కానిస్టే బుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీ క్షలు ఆదివారం సజావుగా సాగాయి. కడప, ప్రొద్దు టూరులో 71 కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 36,534 మంది అభ్యర్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకోగా 33,032 మంది హాజం య్యారు. 3,502 మంది గైర్హాజర య్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 26,997 మంది పురుష అభ్యర్థులు కాగా, 6,035 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. ప్రతి సెంటర్‌లో ఒక ఎస్ఐ, 10 మంది సిబ్బందితో పకడ్బందీ భద్రతా ఏర్పాటు చేశారు. 800 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ప్రతి రెండు సెంటర్లకు సిఐ స్థాయి, నాలుగు సెంటర్లకు డిఎస్‌పి స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు. అభ్యర్థుల కు రవాణా సమస్య లేకుండా ఆర్‌టిసి వారు ప్రత్యేక బస్సులు నడిపారు. **పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్‌సి** చాపాడు మండల పరిధిలోని సిబిఐటి ఇంజినీరింగ్ కళాశాల కేంద్రాన్ని ఎస్‌పి కె.కె.ఎన్ అన్బురాజన్ సందర్శించి అక్కడ పరీక్షల తీరును పరిశీలించారు. ప్రతీ అభ్యర్థిని అక్కడే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఫ్రిస్కింగ్ చేయడం, తదితర విధులను పర్యవేక్షించారు. అనంతరం కడప ఉమెన్స్ కళాశాల, కెఎస్ఆర్ కళాశాల, ప్రొద్దుటూరులోని పలు కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష తీరును పరిశీలించారు. హాల్ టికెట్స్, గుర్తింపు కార్డులను స్వయంగా తనిఖీ చేశారు. బందోబస్తులో ఎలాంటి నిర్లక్ష్య వహించవద్దని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులను అనుమతించే ముందు పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో మైదుకూరు డిఎస్‌పి వంశీధర్ గౌడ్, రూరల్ సిఐ నరేందర్ రెడ్డి, ఖాజీపేట ఎస్ఐ కుళాయప్ప, పోలీసులు పాల్గొన్నారు.

అభ్యర్థులను తనఖీ చేస్తున్న పోలీసులు

శాస్త్రీయ ప్రచారం అవసరం

మాజీ ఎంఎల్‌సి డాక్టర్ గేయానంద్

ముగిసిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

జెవివి శాస్త్రీయ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎంఎల్‌సి డాక్టర్ గేయానంద్ అన్నారు. ఈ ఏడాది యుఎన్ఒ మిల్లెట్ ఏడాదిగా ప్రకటించిందని చెప్పారు. ఆదివారం జయరాజ్ గార్డన్‌లో రాష్ట్ర చెకుముకి సైన్స్ సంబరాలు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఇలాంటి సైన్స్ సంబరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు మరింత భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జెవివి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రాహుల్, మురళీధర్ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా శాస్త్రీయ ఆలోచన విధానాలపై జెవివి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కడపలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 45 టీముల నుంచి 150 మంది విద్యార్థులు భాగస్వాములయ్యారని తెలిపారు. మూఢనమ్మకాల నుంచి ప్రజలను దూరం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు సైన్స్ కార్యకర్తలు 110 మంది, సైంటిస్టులు, ప్రొఫెసర్లు 30 మంది, జీవీవీ కార్యకర్తలు 70 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారని చెప్పారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బి. వెంకటసుబ్బయ్య ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. శ్రీనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు, రాష్ట్ర కార్యదర్శి కుర్ర రామారావు, నాయకులు రామారావు, త్రిమూర్తులు, ఎ.డి.దేవదత్తం, కె.శ్రీనివాసులు, సరస్వతి, మాదాల రాము, జిలానిబాష, జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య, పద్మావతి, రంగనాయకులు, సమతా కన్వీనర్ సరస్వతి, పద్మావతి, కామేశ్వరమ్మ, తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గేయానంద్

ఆలిండియా కౌన్సిల్ సభ్యులుగా మనోహర్ ఎన్నిక

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఐటియు ఆల్ ఇండియా కౌన్సిల్ సభ్యులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ రెండవ సారి ఎన్నికయ్యారు. ఆదివారం బెంగుళూరు నగరంలో సిఐటియు 17వ ఆల్ ఇండియా మహాసభలు ఈ నెల 18 నుంచి 22 వరకు నిర్వహించారు. మనోహర్ ఎన్నిక పట్ల సిఐటియు జిల్లా కోశాధికారి బి.లక్ష్మిదేవి, నగర ప్రధాన కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో అరాచక పాలన

కడప అర్బన్ :రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనసాగుతుందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చట్టాలను ఉల్లంఘిస్తూ నియంత పాలన చేయలేదని తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే దుర్మార్గ పాలన సాగిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. లోకేష్ పాదయాత్రతో జగన్ పాలకు చరమగీతం తప్పదని తెలిపారు.

ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి

కడప అర్బన్ : కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పార్లమెంట్ సాక్షిగా చేసిన చట్టాన్ని అమలు చేయాలని డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు. ఆదివారం పాత బస్టాండ్ లోని డివైఎఫ్ఐ కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే జరిగి ఉంటే జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి లభించేదని చెప్పారు. పారిశ్రామికంగా అభివద్ధి చెంది ఉండేదన్నారు. వైఎస్సార్ స్టీల్స్ లిమిటెడ్ పేరుతో రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి ఏడాదికి 30 లక్షల టన్నుల సామర్థ్యంతో 15 వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పి స్తామని, మూడు సంవత్సరాల లోపల పూర్తి చేసి ప్రారంభిస్తామని 2019, డిసెంబర్ 23న జమ్మలమడుగు మండలంలోని సున్నపురాళ్ల పెద్ద దండ్లూరు మధ్య సిఎం జగన్ శంకుస్థాపన చేశారని చెప్పారు. మూడున్నర సంవత్సరం సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ప్రారంభించలేదని వాపోయారు. సెయిల్ ఆధ్వర్యంలోనే జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్ నాయకులు కార్తీక్ రాహుల్ ఉదయ్ పాల్గొన్నారు.

ప్రయివేటీకరణను అడ్డుకోవాలి

కడప అర్బన్ : కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించే ప్రయత్నాలను కార్మిక పోరాటాల ద్వారా అడ్డుకోవాలని గ్రూప్ సి రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌బాబు పిలుపు నిచ్చారు. ఆదివారం యుటిఎఫ్ భవన్‌లో అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ సి, పోస్ట్‌మెన్, ఎంటిఎస్, జిడిఎస్ తరగతులు ద్వైవార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉధృత పోరాటాల ద్వారా అడ్డుకోవడానికి కార్మికులు సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

అంబవరంలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-వల్లూరు

రాష్ట్రానికి పట్టిన ఖర్మను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. టిడిపి పార్టీ పిలుపు మేరకు వల్లూరు మండలంలోని అంబవరంలో నియోజకవర్గ పుత్తా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ' ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు ప్రజలతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కడ లేని విధంగా పెరిగాయని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టి రాఘవరెడ్డి , ఎల్ఎన్ఆర్ శివారెడ్డి, తిమ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమణ ,సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి రమణారెడ్డి , రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంగిరెడ్డి ,మోహన్ రెడ్డి తిమ్మారెడ్డి, పుల్లారెడ్డి, టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల స్థలాల్లో భవనాల నిర్మాణం దారుణం : టిడిపి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

దళితుల ఇళ్ల స్థలాల్లో ప్రభుత్వం అంగన్వాడి భవనాలు నిర్మించడం దారుణమని మండల టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు కమ్మటి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలో దళితులకు సంబంధించిన ఇళ్ల స్థలాల్లో నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణ పనులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల కిందట తమ స్థలంలో ప్రభుత్వ భవనాలు ఎందుకు నిర్మిస్తున్నారని దళితులు ప్రశ్నించగా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం సమాధానం చెప్పడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అంగన్వాడి భవన నిర్మాణాన్ని నిలిపేయాలన్నారు. లేనిపక్షంలో టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ఉరుసు ఉత్సవాల్లో సలావుద్దీన్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని బెల్లంమండి వీధిలో ఉన్న హజరత్ ఇక్తియార్ షావలి, మియా షావలి దర్గా ఉరుసు ఉత్సవాలలో ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఆదివారం పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుసులో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఉరుసు ఉత్సవాల్లో అన్నదానం చేస్తున్న సలావుద్దీన్

పూర్వ విద్యార్థుల కలయిక

కడప: 1982 - 83 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం చలమారెడ్డి పల్లిలోని ఎమ్మెస్సార్ హిల్ వ్యాలీలో 40 సంవత్సరాల అనంతరం మిత్రులంతా ఒక చోట చేరి గురువులను సత్కరించుకొని తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 60 మంది విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు మొత్తం 200 మంది ఈ వేడుకలలో పాల్గొన్నారు. గురువులైన ఎల్లారెడ్డి, వర దారెడ్డి, సుబ్బయ్య సన్మానించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నీలి శ్రీనివాసరావు, సత్య నారాయణ, నిత్య, రమణ, ఇస్మాయిల్, బాబు, వాసు, గణేష్, రెడ్డి భాస్కర్, శివ శంకర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, భాస్కర్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి, శివాజీ, రాధా, కరుణ, ఖాదరయ్య, రవిశంకర్, బాలాజీ, రషీద్ ,కృష్ణారెడ్డి, డాక్టర్ మల్లికార్జున, సాయి ప్రసాద్, భాస్కర్, బాల మురళి కృష్ణ, చంద్రశేఖర్, రాజా, పుష్ప రాజ్ పాల్గొన్నారు.

పీజీ సీట్లకు 'ఎన్ఎంసి' గుర్తింపు సంతోషకరం

- రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

ప్రజాశక్తి-కడప సిటీ

రిమ్స్ కళాశాలలో పీజీ సీట్లకు ఎన్ఎంసి గుర్తింపు రావడం సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ పేర్కొన్నారు. ఆదివారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ గత శుక్రవారం గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ఎన్ఎంసి అధికారులు జనక్‌కుమార్, డాక్టర్ విజయ్‌గుప్త, డాక్టర్ యామిని రిమ్స్ కళాశాలలోని జనరల్ మెడిసిన్, కంటి, గైనిక్ విభాగాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. జనరల్ మెడిసిన్ విభాగంలో 12 పీజీసీట్లు, గైనిక్ విభాగంలో 7, కంటి విభాగంలో 3 సీట్ల గుర్తింపు కోసం వారు తనిఖీ చేపట్టారని ఆమె తెలిపారు. ఎన్ఎంసి బృందానికి మూడు విభాగాధిపతులు, డిపార్ట్‌మెంట్ వైద్యులు, సిబ్బంది సహకరించారని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

పోరుమామిళ్ల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు ఆదివారం రోజున సెలవులు ప్రకటించినా పోరుమామిళ్ల పట్టణంలోని ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు మాత్రం విద్యాశాఖ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పాఠశాలలు, కళాశాలలు నడుపుతున్నాయని అలాంటి విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సెలవు రోజుల్లోనూ పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నాయని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా వాటికి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మండల నాయకులు వంశీ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

చెన్నూరు : గుర్రంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఓబులంపల్లి గ్రామంలో లక్ష్మీనారాయణ ఆస్పత్రిలో ఆదివారం ముండ్ల లక్ష్మీ శేఖర్ రెడ్డి. ముండ్ల శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో కడప నగరానికి చెందిన డాక్టర్ కార్తీక్ అందేలా వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా 200 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. గుర్రంపాడు. నజీర్ బేగుపల్లి. ఓబులంపల్లి. ముళ్ళపల్లి. రామనపల్లి. రాచనాయపల్లి. వాటర్ గండి. ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరానికి తరలివచ్చారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, నిర్వాహకులు ముండ్ల లక్ష్మి శేఖర్ రెడ్డి. ముండ్ల శ్రీనివాసరెడ్డి, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై యువతకు అవగాహన

పోరుమామిళ్ల టౌన్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బద్వేలు మోటర్ వెహికల్ ఇన్‌స్పెటర్ శేఖర్ రావు ఆధ్వర్యంలో రహదారి భద్రత, వాహనాలపై ఆదివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరమూ జనవరి 18 నుంచి 24 వరకు వారం రోజుల పాటు రాష్ట్రమంతటా రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. 18 సంవత్సరాల వయసు నిండిన యువత కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. వాహనాలు నెమ్మదిగా నడపాలని,18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల సిఐ సురేష్ రెడ్డి, కళాశాల ప్రన్సిపల్ జయసుబ్బారెడ్డి,అధ్యాపకులు చిలుకూరి సూర్యనారాయణ పాల్గొన్నారు.

హజ్ హౌస్ గురించి మాట్లాడే అర్హత టిడిపికి లేదు

చెన్నూరు :హజ్ హౌస్ గురించి మాట్లాడే నైతిక హక్కు తెలుగుదేశం పార్టీకి లేదని, రూ. 25 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్‌బాష అన్నారు, ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మైనార్టీల కోసం హజ్ హౌస్ నిర్మిస్తామని చెప్పినప్పుడు, తామంతా స్వాగతించామన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా హజ్‌హౌస్‌ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. హజ్ హౌస్ మైనార్టీలకు ఏ విధంగా ఉపయోగపడని విధంగా తెలుగు దేశం పార్టీ వారు నిర్మించడం చాలా బాధాకరంగా ఉందని ఆయన తెలిపారు. ఇష్టానుసారంగా తక్కువ ఎత్తులో నిర్మించడం వల్ల వర్షం వచ్చిన ప్రతిసారీ మునకకు గురవుతుందని వాపోయారు. ఇప్పటికైనా మంచి సలహాలు, ఇస్తే తాము కూడా సంతోషిస్తామని చెప్పారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కరీం, బాసు, వైసిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

కడప : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం, విద్యుత్ సమస్యల పరిష్కారం పై 'ప్రత్యేక విద్యుత్ అదాలత్' ను సోమవారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు కడప మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విద్యుత్ కార్యాలయంలో నిర్వహిస్తామని కడప డివిజన్ విద్యుత్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. నరసింహ ప్రసాద్ తెలిపారు. తన ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను రాత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రత్యేక విద్యుత్ అదాలత్ ను విద్యుత్ వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలి విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

పశువైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వెదురూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినదని పశువైద్యులు డాక్టర్ సి.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల వైద్య బృందం, జూనియర్ పశు వైద్యులు కలిసి జాతీయ సేవ పథకంలో భాగంగా నిర్వహించారు. కార్యక్రమానికి కావలసిన మందులు, ఖనిజ లవణ మిశ్రమాలను ఆరెస్, దోమేస్ట కంపెనీ వారు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యశిబిరంలో 45 పశువులకు గర్భకోశ చికిత్సలు, 70 పశువులకు సాధారణ చికిత్సలు, 500 కోళ్లకు తెగులు రాకుండా మందులు అందజేశారు. రైతులకు ఏడాదికి ఒక దూడ పొందేలా పోషణలో తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. పశవులన్నింటికి నట్టల నివారణ మందులు తాపించాలని కోరారు. పశువు ఈనిన 3 నెలలకు ఎద సూది వేయించడం వల్ల లాభాలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో స్థానిక, పశువైద్య కళాశాల జాతీయ సేవ పథకం అధికారులు డాక్టర్ పి.కళ్యాణి, డాక్టర్ ఎ.ప్రశాంత్, డాక్టర్ సాయి దిలీప్ గుప్త, క్లినికల్ విభాగం ఆచార్యులు డాక్టర్ కె.జ్యోతి, పి.రేవతి, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

ఖనిజ, లవణ మిశ్రమాలను అందజేస్తున్న వైద్యులు

ఉచిత హోమియో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ద్వేవస్థాన ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి అపూర్వ స్పందన వచ్చినట్లు అవోపా హోమియో క్యాంపు చైర్మన్ పోలేపల్లె సాయి సత్య నారాయణ తెలిపారు. ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. కడపకు చెందిన హోమియో వైద్యులు డాక్టర్ వెంకట శేషఫణి 132 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అవోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెంకట్రాం, వేంపల్లె అవోపా అధ్యక్షుడు గోవర్ధన్, సభ్యులు ద్వారక, లక్ష్మిశెట్టి, దారా మధుకర్, వినయ్‌కుమార్, భరత్, మనోజ్, అరుణ్, సాయి, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు బచ్చు సుబ్బారావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల హరికృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న శేషఫణి

సంఘీభావాలు ఒకచోట చేరుస్తాయి

ప్రజాశక్తి - మైదుకూరు

సంఘీభావాలు అందరినీ ఒకచోట చేరుస్తాయని జివిఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జివి రమణ పేర్కొన్నారు. స్థానికంగా ఆయన ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత బలిజ వధూవరుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఏ కులంలోనైనా అందరూ ఐకమత్యంతో ఉన్నప్పుడే ఇలాంటి వివాహ పరిచయ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కమ్యూనిటీ పరమైన శుభకార్యాలు జరిగేందుకు వీలుంటుందన్నారు. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పేద, మధ్యతరగతి వారి వివాహాలు జరిగే అవకాశం ఉందన్నారు. తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూల్ జిల్లాల వధూవరుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరి వివరాలు ఒకరు తీసుకొని పరిచయాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాచనూరు సుబ్బరాయుడు, ప్రముఖ న్యాయవాది ఆర్.శ్రీను, గంగుల వెంకటపతి, భానుప్రసాద్, రామకృష్ణ, రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జివి రమణ

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూ రవుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఎస్. ఉప్పలపాడు గ్రామంలో ఆదివారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికెళ్లి వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే కార్యాలయాలు, అధికారులు, నాయకుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఆ పరిస్థితిలేదన్నారు. రాబోవు రోజుల్లో జగనన్నకు ప్రజలందరూ అండగా ఉండి మరోసారి సీఎంగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా యేసు సూపర్‌పాడు గ్రామంలో ప్రజల నుండి విద్యుత్ స్తంభాలు, డ్రయినేజీ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిటిసి టికె లక్ష్మీదేవి, ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు గుర్రప్ప, హనుమంత్‌రెడ్డి, డైరెక్టర్ మార్బుల్స్ శీను, ఉప్పలపాటి యోబు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పిల్లల భవిష్యత్ కోసం ఆలోచించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మనపిల్లల భవిష్యత్ కోసం మనం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని స్వరాజ్య నగర్‌లో ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ సంక్షేమ పథకాల పేరిట మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆ మోసాలు మహిళలకు తెలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బండారు శ్రీనాథ్, రజక సంఘం వెంకటరమణ, శంకర్‌రెడ్డి, శివారెడ్డి, టింబర్ డిపో షఫీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మూళ్ళ అలిబేగ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాల చరణ్‌కుమార్, నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

మహిళకు అభివాదం చేస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

26న రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఈ నెల 26న జరిగే రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని విజయవంతం చేయాలని పలు ఉద్యమ నాయకులు తీర్మానించారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో ఆదివారం భావప్రకటనా స్వేచ్ఛపై ఐక్య కార్యాచరణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్, బిఎస్‌పి నాయకులు జయరాం, బిసి సంక్షేమ సంఘం నాయకులు రామాంజనేయులు, విరసం నేత వరలక్ష్మి, చైతన్య మహిళా సంఘం నాయకులు పద్మ, సృజన శీను పాల్గొన్నారు.

వెలగని వీధిదీపాలు.. తప్పని అగచాట్లు

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రజా సం క్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ప్రజల ఇక్కట్లు మాత్రం తొలగడం లేదు. ఖాజీపేట మేజర్ పంచాయతీలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వీధి దీపాలు వెలుగుకు నోచుకోవడం లేదు. వీధి దీపాల నిర్వ హణ అస్తవ్యస్తంగా ఉంది. పలు కాలనీల్లో వీధి దీపాలు నిరంతరాయంగా వెలుగుతుండగా, మరికొన్ని చోట్ల వెలుగుకు నోచుకోవడం లేదు. దీంతో కాలనీల్లో తీవ్ర అంధకారం నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక టీచర్స్ కాలనీలోని ఇంటిగ్రేటెడ్ వసతిగృహానికి వెళ్లే దారిలో వీధి దీపాలు వెలుగుకు నోచుకోకపోవడంతో కాలనీవాసులు, ఆ దారి గుండా వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పాఠశాల నుంచి వసతి గృహానికి వెళ్లాలంటే చీకటిగా ఉంటుందని, విష సర్పాల సంచారం వల్ల ప్రాణభయంగా ఉందని విద్యార్థులు హడలిపోతున్నారు. వీధి దీపాలు లేక పలుచోట్ల మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని మరికొందరు కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవడంతోపాటు, దీపాలు అమర్చని చోట కొత్త దీపాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వీధి దీపం లేక అలంకారప్రాయంగా ఉన్న స్తంభం

ఆలయ అభివృద్ధికి సాయమందిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలోని పురాతన చెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధికి మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆదివారం రూ.లక్ష వితరణ చేశారు. నగదును ఆలయ చైర్మన్ ఎం.నిరంజన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నకేశవ స్వామి దేవాలయం ఎంతో పురాతనమైందన్నారు. ఆలయ పునరుద్ధరణకు కృషి చేస్తున్నామన్నారు. తన వంతుగా రూ.లక్ష విరాళం అందజేశామన్నారు. ప్రభుత్వం నుంచి కావాల్సిన పూర్తి సహకారాన్ని అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధికి విశ్వనాథపురం గ్రామానికి చెందిన కార్తీక్‌రెడ్డి రూ.2 లక్షలు అందజేసిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో కాత్యాయని కన్స్ట్రక్షన్ ఎండి పివి రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, సర్పంచు శివప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌కు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

నిధులు, విధుల్లేని బిసి కార్పొరేషన్లు : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి పాలనలో బిసి కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాల్లా, గారకాయలుగా, ఆరవ వ్రేలుగా ఉన్నాయని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేరుకు 56 కార్పొరేషన్లు, 56 మంది చైర్మన్లు, 672 మంది డైరెక్టర్లు ఉన్నప్పటికీ నిధులు, అధికారాలు, విధులు లేవన్నారు. నేతి బీర కాయలో నెయ్యి ఉండదు.. బిసి కార్పొరేషన్‌లలో నిధులు ఉండవని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. వైసిపి, టిడిపి బిసిల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. ఆ పార్టీలు అర చేతిలో వైకుంఠం చూపిస్తున్నట్లు తెలిపారు. టిడిపి, వైసిపి అవిర్భావం కాక ముందే 1970లో జిఒ నెంబర్ 1793 ద్వారా కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్య, ఉద్యోగాల్లో బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వం 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. 1993లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 34 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 2008లో ఎస్సీ, ఎస్టీలతో సమానంగా బిసి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని వివరించారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం వట్టి మాటలు కట్టిపెట్టి బిసి రిజర్వేషన్లల్లో విధులు, నిధులు, అధికారాలు ఇవ్వాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. పాదయాత్రలకు అనుమతి ఇవ్వకుండా తిరస్కరించడం ఎక్కడా లేదన్నారు. ఏ ప్రభుత్వం ఇలా చేయలేదని సిఎం జగన్‌రెడ్డి తల్లి విజయమ్మ చేసిన వ్యాఖ్యలు హర్షణీయమని తెలిపారు. ప్రతి పక్షాలను ప్రభుత్వం గౌరవించినప్పుడే ఆ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్‌రెడ్డి జిఒ నెంబర్ 1ని రద్దు చేయాలని సూచించారు. ప్రతి పక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాదయాత్రలు చేసుకునేందుకు అనుమతినివ్వాలని తులసిరెడ్డి కోరారు.

సంక్షోభంలో రాష్ట్ర భవిష్యత్ : భూపేష్‌రెడ్డి

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్న భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - మైలవరం

ప్రజలకు సంక్షేమంటూనే రాష్ట్ర ప్రభుత్వం వారి భవిష్యత్‌ను సంక్షోభంలోకి నెడుతోందని టిడిపి జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామంలో ఆదివారం ఆయన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని వివరించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతోందని, ఇక మద్యపాన నిషేధం ఎక్కడ అమలవుతుందని విమర్శించారు. కరెంటు బిల్లులు ఇష్టానుసారంగా వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. ఎక్కడ చూసినా రోడ్లు గుంతలతో దర్శనమిస్తున్నాయన్నారు. ఒక చేత్తో సంక్షేమ పథకాల రూపంలో నగదు ఇస్తూ.. మరో చేత్తో నిత్యావసర సరుకుల ధరల రూపంలో సామాన్యుని నడ్డి విరుస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని సామాన్యులు గమనించాలని ఆయన కోరారు. మనకు ఇచ్చే దానికంటే రెట్టింపు వసూలు చేస్తున్నారనే విషయం గమనించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయకపోతే రాష్ట్రం 30 ఏళ్ళు వెనక్కి పోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, పరిశీలకులు ఎమ్.రామకృష్ణ, దొమ్మరనంద్యాల నాయకులు యనమల తులసిరెడ్డి, భూసిరెడ్డి, చైతన్యరెడ్డి, ఖాదర్, రామయ్య, దిలీప్, ఎస్.శేఖర్, జింక శంకర్, మంగలి లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం

ప్రజాశక్తి - వేంపల్లె

వడియారాజులు అందరూ ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధించేందుకు అవకాశం ఉంటుందని కాణిపాకం దేవస్థానం డైరెక్టర్ గోగుల కొండయ్య పేర్కొన్నారు. స్థానిక ఎంఎంఆర్ కళ్యాణమండపంలో ఆదివారం వడియారాజుల మండల శాఖ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మండల శాఖ వడియారాజుల సంఘం అధ్యక్షుడుగా మల్లె సంటెన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వడియారాజులకు చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకోవాలంటే అందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు మల్లె సంటెన్న మాట్లాడుతూ వడియారాజుల్లో ఉన్న పేదలను ఆదుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. తనపై ఉన్న నమ్మకంతో పదవి ఇచ్చినందుకు స్థానిక వడియారాజులకు సంటెన్న కృతజ్ఞతలు తెలిపారు. సంటెన్నను, కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

వడియారాజుల సంఘం నూతన కార్యవర్గం

వేంపల్లె మండల వడియారాజులు సంఘం నూతన అధ్యక్షులుగా మల్లె సంటెన్నను, గౌరవాధ్యక్షులుగా మల్లె గంగరాజు, బత్తుల ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా వల్లెపు రాజు, వల్లెపు రమణ, రాచవీటి తేజా, బత్తుల గంగధర్, బత్తుల మోహన్, ప్రధాన కార్యదర్శిగా గోగుల ఎర్ర కొండయ్యను ఎన్నుకున్నారు. సంయుక్త కార్యదర్శిగా వల్లెపు రత్నయ్య, వడియారాజులు యూత్ అధ్యక్షుడుగా గోగుల మారుతికుమార్, ఉపాధ్యక్షులుగా శివ, గంగయ్య, లోకేష్‌కుమార్, న్యాయ సలహదారులుగా బాలకొండయ్య, యోగేశ్వర్‌తోపాటు పలువురిని కార్యవర్గంలో ఎన్నుకున్నారు.

చర్చించకుండా కమిటీ ఏర్పాటు శోచనీయం

వడియారాజులు అందరితో చర్చించకుండా కొందరు నాయకులు కలిసి కమిటీని ఏర్పాటు చేయడం శోచనీయమని వడియారాజుల నాయకులు జరిపిటి సుధాకర్, బ్రహ్మయ్య, కిట్టయ్య, శ్రీను, రమణలు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ వెయ్యి కుటుంబాల వడియరాజులు కార్తీక భోజన కార్యక్రమంతో పెద్దల సమక్షంలో ఆ రోజునే కార్యవర్గం ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. అయితే వడియారాజుల కోసం కమిటీ భవనం, కళ్యాణ మండపం నిర్మించాలని చర్చ రావడంతో కమిటీ ఏర్పాటుకు సమయం ఇచ్చారన్నారు. కేవలం 5 కుటుంబాల వడియారాజులు ఎవరిని సంప్రదించకుండా హడావుడిగా వారి అంతకు వారే నిర్ణయం తీసుకొని కమిటీ వేశారని ఆరోపించారు. ఈ కమిటీని తాము స్వీకరించడం లేదని, త్వరలో అందరి వడియారాజుల కుటుంబాల సహకారంతో నూతన కమిటీని వేస్తామన్నారు. కార్యక్రమంలో వడియారాజులు చంటి, భార్గవ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

సంటెన్నను సన్మానిస్తున్న అభిమాని మహమ్మద్

నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి - మైదుకూరు

జల్లు లక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమార్తె వెంకటసుబ్బమ్మ స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు ఆహార పొట్లాలు, పండ్లు అందజేశారు. ఆమె స్నేహితురాలు ఐకెజి యస్.కుమారి, సంస్థ నిర్వాహకులు కృష్ణయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఆహారం, పండ్లు పంపిణీ చేస్తున్న దాతలు

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : డ్రైవర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎంవిఐ నారాయణ పేర్కొన్నారు. 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రయివేట్ హాస్పిటల్‌లో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పకుండా ధరించాలన్నారు. కారు డ్రైవింగ్ చేసే వారు సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలన్నారు. అనంతరం బోర్డులు, పలు రకాల సిగ్నల్స్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎంవిఐ శ్రీనివాసరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ రెప్స్ నూతన కార్యవర్గ ఎన్నిక

కడప అర్బన్ : ఎపి మెడికల్ అండ్ సేల్స్ రెప్స్ యూనియన్ జిల్లా వార్షిక సర్వ సభ్య సమావేశం ఆదివారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ కుమార్ మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికపట్ల హర్షం వ్యక్తం చేశారు. సమస్య, హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, మెడికల్ రెప్స్ హాజరయ్యారు. నూ తన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు రామభూపాల్‌రెడ్డి, సహా ధ్యక్షులు రామపుల్లయ్య, నరసింహులు, కార్యదర్శి జింకా శంకర్ నారాయణ, సహాయ కార్యదర్శులు మహేష్, విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారి కౌతాలం వళి, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.రామాంజులరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం. అమర్‌నాథ్‌రెడ్డి, హరికృష్ణ, బాలచంద్ర, దుర్గాప్రసాద్, శివ మల్లారెడ్డి, సిద్ధారెడ్డి, శశికుమార్, శ్రీనివాసులరెడ్డి, కిరణ్‌కుమార్, బాలగురవయ్య పాల్గొన్నారు.

29న సీమ సాహిత్యం సదస్సు

కడప అర్బన్ : వైవీయూ ఆధ్వర్యంలో సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెల నెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 116వ సదస్సును ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఆచార్య కొత్తపల్లి గంగాధర వేణు నాటకాలు ఒక పరిశీలన' అనే అంశంపై విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ రసాయనశాస్త్ర అధ్యాపకులు ఆచార్య కొత్తపల్లి గంగాధరవేణు ప్రసంగిస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

పేదలకు భూములు చూపాలి

- వ్య.కా.స జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలో అసైన్‌మెంట్ లబ్ధిదారులకు సర్వేచేసి భూములు చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారులకు భూములు చూపించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. 2006, 2007 కాలంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భూ పంపిణీలో భాగంగా మండలంలో అర్హులైన పేదలకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా దాదాపు 2500 ఎకరాలు ఇచ్చారని, నేటికి 15ఏళ్లు గడిచినా ఇంకా దాదాపు 1200 ఎకరాల భూమిని లబ్ధిదారులకు సర్వే చేసి చూపించలేదని ఆయన ఆరోపించారు. సోమిరెడ్డిపల్లె, నరసన్నపల్లె, మద్దిరెడ్డిపల్లె, పాపిరెడ్డిపల్లె, కొండువారిపల్లె, పలుగురాళ్లపల్లె, కొత్తపల్లె, బాకరపేట, రవీంద్రనగర్, తోట్లపల్లె తదితర గ్రామల ప్రజలు సంవత్సరాల తరబడి రెవెన్యూ, ఆర్‌డిఒ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఉపయోగం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా హామీ తప్ప ఫలితంలేదన్నారు. ఇదే అదునుగా కొందరు పలుకుబడిగల వారు భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించే ఆలోచనలు చేస్తోందని, ఈ లోపే గత లబ్ధిదారులకు ఆ భూములను చూపించాలన్నారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్, మండల నాయకులు రమణయ్య, భాస్కర్, నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివకుమార్

పాదయాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - ఖాజీపేట

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టనున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కమలాపురం ఫరూక్ అహ్మద్ పిలుపునిచ్చారు. స్థానికంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 27నుంచి లోకేష్ చేపట్టనున్న పాదయాత్రతో వైసిపి నాయకుల్లో వణుకు మొదలైందన్నారు. పాదయాత్ర 400 రోజులపాటు నాలుగువేల కిలోమీటర్లు జరుగుతుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర చేస్తారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. పాద యాత్రకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. సమావేశంలో గోవిందు, సుబ్బయ్య, ఖాజీపేట మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి వివిఎస్ జలీల్‌అహ్మద్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె గంగాధర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు పల్లె గంగులయ్య. బి.ఉపేంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమలాపురం ఫరూక్ అహ్మద్

2024 ఎన్నికలకు సిద్ధం కావాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

2024 ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం వైసిపి కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతి నిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగుర నివ్వనని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సభ ఏర్పాటు చేశామన్నారు. చంద్రబాబు అధికారంలో ఉండగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఒక్కటంటే ఒక్కటి చేసిన అభివృద్ధిని చూపించాలని టిడిపి నాయకులకు సవాల్ విసిరారు. ఏమి సాధించారని టిడిపి నాయకులు ఓట్లడుగుతారని ప్రశ్నించారు. మాకేం ఖర్మ మళ్లీ టిడిపి వాళ్లు మావద్దకొస్తున్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు. అంతకు ముందు జడ్‌పి చైర్మన్ అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ.. ఏమి చేసినా ఎమ్మెల్యే రాచమల్లు వినూత్నంగా చేస్తారని కితాబునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

తెలుగు వెలుగును కాపాడిన మహనీయుడు 'గిడుగు'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

తెలుగు వెలుగును కాపాడిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని తెలుగు భాషా పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం గిడుగు రామ్మూర్తి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు భాష వ్యాప్తికి అడ్డంకి గ్రాంధికమే అని గ్రహించి గిడుగు రామ్మూర్తి వ్యవహారిక ఉద్యమాన్ని లేవనెతారన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, కోశాధికారి భోగా గంగాధర్, ఉపాధ్యాయలు సురేష్, వెంకటప్రసాద్, రాజగోపాల్ పాల్గొన్నారు.

గిడుగు చిత్రపటం వద్ద నివాళలర్పిస్తున్న తెలుగు భాషాభిమానులు

వాల్తేరు వీరయ్య విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

మెగాస్టర్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య చిత్రం విజయవంతమైన సందర్భంగా చిరంజీవి యువత అధ్యక్షులు పండ్రా రంజిత్‌కుమార్, మోగా అభిమానులు రాజా సినిమాహాలులో విజయోత్సవ సంబరాలు చేశారు. ఆదివారం అభిమానులకు, సినీ ప్రేక్షకులకు అన్నదాన నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ సినిమాలో హాస్యం, నటన, సెంటిమెంట్, మంచి పాటలు ఉన్నాయని తెలిపారు. డబ్బు వసూళ్లలో రికార్డులు సృష్టించిందని చెప్పారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు హబిబుల్లా, నాయకులు శివరాం, చిన్న, రామమోహన్, అంజి, సుబ్బరాయుడు, సుధీర్, నాగేంద్ర, అశోక్, విగ్నేష్, శివ, నాగేంద్ర, అభిమానులు పాల్గొన్నారు.

అమ్మవారిశాల ఆలయంలో చోరీకి యత్నం

- సిసి కెమెరా ధ్వంసం

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక మెయిన్ బజార్‌లో ఉన్న అమ్మవారిశాల ఆలయంలోకి ప్రవేశించేందుకు దుండగులు ప్రయత్నం చేశారు. అమ్మవారి శాల వెనుక వీధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ధ్వంసం చేశారు. శనివారం రాత్రి కరెంటు లేకపోకడంతో ఆలయంలోకి చొరబడేందుకు గుర్తు తెలియని దుండగులు మాస్క్ ధరించి చోరీకి యత్నించినట్లు స్థానికులు తెలిపారు.

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ సీజ్

ప్రజాశక్తి - పెండ్లిమర్రి

మండల పరిధిలోని గంగనపల్లి పంచాయతీలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్‌ను ఆదివారం తహశీల్దార్ ఉదయ భాస్కరరాజు సీజ్ చేశారు. అందిన సమాచారం మేరకు ఆయన దాడి చేశారు. అనుమతిలేకుండా గ్రావెల్ తరలిస్తుండడం పట్ల తహశీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాలిక ప్రసవంపై విచారణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పట్టణంలోని కొత్త ఇందిరమ్మ కాలనీ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 9వతరగతి చదివే బాలిక ప్రసవంపై అధికారులు విచారణ చేపట్టారు. ఆదివారం జిల్లా సమన్వయ అధికారి వెంటకటరావు, విజయవాడకు చెందిన హెల్త్ మానటరింగ్ అధికారి రాజేష్ గురుకుల పాఠశాలను సందర్శించి సంఘటనపై ఉపాధ్యాయులను, సిబ్బందిని విచారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు చర్యలు తీసుకునే అధికారం లేదని, ఉపాధ్యాయులను, సిబ్బందిని, విద్యార్థులను విడివిడిగా విచారించామని, నివేదిక కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. బాలిక నిత్యం తోటి పిల్లలతో ఆడుకుంటుండడంతో పాఠశాల సిబ్బంది గుర్తించలేకపోయారని పేర్కొన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ బిందుమాధవి పేర్కొన్నారు.

పాఠశాల సిబ్బందిని విచారిస్తున్న అధికారులు

అదనపు ఆయకట్టును సృష్టించడమే లక్ష్యం

- రూ.12.10 కోట్లతో లీకేజీ పనులకు ప్రతిపాదనలు
- 80 జికెఎల్ఐ డ్రిప్ ఇరిగేషన్ సంపుల నిర్మాణం
- జిఎన్ఎస్ఎస్ పరిధిలోని ప్రాజెక్టుల్లో 48 టిఎంసిలు నిల్వ
- జిఎన్ఎస్ఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డి

ముఖా ముఖి..

ప్రజాశక్తి -కడపప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని 15 సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో అదనపు ఆయకట్టును సాగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. రూ.400 కోట్లతో మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాల్లోని చిన్న, మధ్యతరహా, భారీ సాగు నీటి ప్రాజెక్టుల పరిధిలో తక్కువ వ్యయంతో కూడిన డిస్ట్రిబ్యూటరీ పనులు చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలపై దృష్టి సారించాం. జికెఎల్ఐ పరిధిలోని డ్రిప్ ఇరిగేషన్ పనుల్లో భాగంగా చేపట్టిన 900 సంపుల్లో 82 సంపుల నిర్మాణ పనుల పూర్తి చేశాం. అనంతరం ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్దదైన మొగమేరు అక్విడక్ట్‌ను పూర్తి చేయడంపై దృష్టి సారించామని గాలేరు- నగరి సుజల స్రవంతి పథకం సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎం. మల్లికార్జునరెడ్డిని ప్రజాశక్తి కలిసిన సందర్భంగా ముఖాముఖి. ...

ఉమ్మడి జిల్లాలోని అదనపు ఆయకట్టు వివరాలు తెలపండి?

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు ఎనిమిది లక్షల ఎకరాల ఆయ కట్టు అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే. రాష్ట్రప్రభుత్వం తక్కువ సమయంలో అత్యధికంగా అదనపు ఆయకట్టుకు నీరందించడంపై దృష్టి సారించింది. ఇందులోభాగంగా 2023 డిసెంబర్ నాటికి జిఎన్ఎస్ఎస్ పరిధి లోని సర్వరాయసాగర్, వామికొండ ప్రాజెక్టుల పరిధిలోని 35 వేల ఎకరా లకు సాగునీటిని అందించే దిశగా దృష్టి సారించింది.

జిఎన్ఎస్ఎస్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల వివరాలు?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో ఆరు చిన్న, మధ్యతరహా, భారీ సాగు నీటి ప్రాజెక్టులున్నాయి. ఇందులో ఒకటి భారీ, ఐదు మధ్య తరహా ప్రాజెక్టులున్నాయి. గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాలెం, మైలవరం, సిబిఆర్ ప్రాజెక్టులున్నాయి.

ప్రాజెక్టుల నీటి నిల్వ పరిమాణమెంత?

జిఎన్ఎస్ఎస్ సాగునీటి ప్రాజెక్టులు 54.489 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రస్తుతం 48 టిఎంసిలు నిల్వ ఉన్నాయి.

డిస్ట్రిబ్యూటరీ పనుల వివరాలు తెలపండి?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో ఫేజ్-2లోని ప్యాకేజీ-1, ప్యాకేజీ-2, ప్యాకేజీ-3 పరిధిలోని గండికోట, సర్వరాయసాగర్, వామికొండ తదితర రిజర్వాయర్ల పరిధిలో 372 కిలోమీటర్ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ పనులకు రూ.400 కోట్ల వ్యయంతో మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని టెయి లెండ్ వరకు నీటిని అందించే అవకాశం ఉంది.

డిస్ట్రిబ్యూటరీల ద్వారా అదనపు ఆయకట్టు గురించి మాట్లాడండి?

జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ నిర్మాణాలకు రూ.200 నుంచి రూ.400 కోట్లు విడుదల చేస్తే జిల్లాలోని ఆరు లక్షల ఎకరాల్లో మూడు లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని అందిస్తాం. ఇందులో పులివెందుల నియోజకవర్గ పరిధిలోనే 1.66 లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉంది. మిగిలిన తెలుగుగంగ ప్రాజెక్టుల పరిధిలో అదనపు ఆయకట్టు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. పులివెందుల పరిధిలోని 1.65 లక్షల ఎకరాల్లో 1.25 లక్షల ఎకరాలు మైక్రో ఇరిగేషన్ కింద అందుబాటులోకి వస్తుంది. ఈమేరకు ప్రాజెక్టుల వారీగా డిస్ట్రిబ్యూటరీ నిర్మాణ పనులపై సర్వే చేపట్టాల్సి ఉంది.

ఫేజ్-2లోని నాలుగవ ప్యాకేజీ గురించి వివరించండి?

జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2లోని నాలుగో ప్యాకేజీకి ఫారెస్టు సమస్య ఎదురవుతోంది. 119 కిలోమీటర్ నుంచి 240 కిలోమీటర్ వరకు నాలుగో ప్యాకేజీ ఉంటోంది. ఇందుకు 2500-2800 ఎకరాలను సేకరించాల్సి ఉంది. ఇందుకుగానూ రూ.2,550 కోట్లు ఫారెస్టు డిపార్టుమెంట్‌కు చెల్లించాల్సి ఉంది.

సర్వరాయసాగర్ లీకేజీ పనుల సంగతేమిటి?

రూ.212 కోట్లతో సర్వరాయసాగర్ ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలిచాం. ఇందులో లీకేజీ పనులకు సంబంధించి రూ.5.50 కోట్లు, వామి కొండ కింద రూ.6.6 కోట్ల వ్యయంతో కూడిన ప్రతి పాదనలు పంపించడమైంది. పాలనామోదం లభించింది. టెండర్లు పిలవడమే ఆలస్యం. రిజర్వాయర్ కట్ట కిందిభాగంలో నీటి లీకేజీ గురించి నీటి లీకేజీని అరికట్టడానికి అత్యాధునిక సాంకేతికతో గ్రౌటింగ్ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

మైక్రో ఇరిగేషన్ పనుల తీరుతెన్నుల గురించి వివరించండి?

రూ.1260 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టడమైంది. జికెఎల్ఐ పరిధిలోని 800 సంపుల్లో ఇప్పటికి 120 సంపులు పూర్తి చేయడమైంది. మిగిలిన నిర్మాణాలను పూర్తి చేయడంపై దృష్టి సారించాం. ఎల్ఎ సంబంధించిన సమస్య కొనసాగుతున్నందున ఆలస్యంగా సాగుతోంది. ఏదేమైనప్పటికీ సాధ్యమైన మేరకు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రాధా న్యత ఇచ్చాం.

మైలవరం రిజర్వాయర్ల కట్టల పునరుద్ధరణ ఎప్పుడో?

గతేడాది నవంబర్, డిసెంబర్ మాసాల్లో కురిసిన అధిక వర్షాలు ధాటికి పోటెత్తిన వరదల కారణంగా మైలవరం, చిత్రావతి రిజర్వాయర్ల కట్టలు కుంగిన మాట వాస్తవమే. వీటి పునరుద్ధరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. మైలవరం మరమ్మతులకు రూ.83 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. రాష్ట్రప్రభుత్వం నుంచి ఆమోదం లభించడమే ఆలస్యం.

కాలేటివాగు ప్రాజెక్టు పురోగతిని వివరించండి?

2023 మే నాటికి కాలేటివాగు పనుల్ని పూర్తి చేస్తాం. పిఎల్ఆర్ కాంట్రాక్టు సంస్థ రూ.50030 కోట్లతో టెండరును దక్కించుకుంది. రూ.4,300 కోట్ల పనుల్లో ఇప్పటి వరకు 20 శాతం పనులు చేపట్టింది. కడప జిల్లాలో 40 వేలు, అన్నమయ్య జిల్లాలో లక్ష ఎకరాలు, చిత్తూరు జిల్లాల్లో 1.50 లక్షల ఎకరాలు వెరసి 2.90 లక్షల ఎకరాల ఆయకట్టు అందుబాటులోకి రానుంది.

చిత్రావతి-ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల పురోగతి తెలపండి?

రూ.850 కోట్లతో చిత్రావతి- ఎర్రబలి ఎత్తిపోతల పనులు చేపట్టాం. రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోతల ద్వారా పంపింగ్ చేయాల్సి ఉంది. ఇందులో వేముల, వేంపల్లి ప్రాంతాల్లోని ఆరు చెరువులను నిం పాల్సి ఉంది. అనంతరం వేంపల్లిలోని గిడ్డంగివారి పల్లి చెరువును నీటిని సరఫరా చేయడం ద్వారా 10 వేల ఎకరాల అదనపు ఆయకట్టు లభించే అవకాశం ఉంది. ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల వల్ల యుసిఐఎల్ పరిధిలోని ఆరు నిర్వాసిత గ్రామాలకు శుద్ధ జలాన్ని అందిస్తాం.

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పురోగతి ఎలా ఉంది?

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పనుల్ని వేగవంతం చేశాం. సుమారు రూ.ఎనిమిది వేల కోట్లతో పనుల్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కడప జిల్లాలో రూ.500 కోట్లతో జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ విస్తరణ, రూ.650 కోట్లతో గండికోట లిఫ్టు స్కీమ్ పను లతోపాటు మరో రూ.350 కోట్లతో ఇతర పనుల్ని చేపట్టడం జరిగింది. ఈలెక్కన ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 75 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది.

ఇష్టారాజ్యంగా స్టాఫ్‌నర్స్ పోస్టింగులు

- 15 రోజుల గడువుకు తిలోదకాలు
- సెల్ మెస్సేజ్‌ల రూపంలో పోస్టుల భర్తీ
- నంద్యాల, చిత్తూరు జిల్లాల్లో గందరగోళం
- డిడి సంతకాలు లేకుండానే పోస్టింగ్స్?!

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో స్టాఫ్‌నర్స్, ఎంఎల్‌హెచ్‌పిల పోస్టింగ్స్ వ్యవహారం గుట్టు చప్పుడు గాకుండా సాగిపోతోంది. రాయలసీమ రీజియన్ జోన్ -4 పరిధిలో ఈనెల 17,18 తేదీల్లో 291 స్టాఫ్‌నర్స్ పోస్టులకు, 391 ఎంఎల్‌హెచ్‌పి పోస్టులకు కౌన్సెలింగ్ నడిచింది. ఆర్‌డి కార్యా లయం మొదటి విడతలో మిగిలిపోయిన పోస్టింగులకు రెండవ విడత కింద ఈనెల 21న 52 మంది, 28 ఎంఎల్‌హెచ్‌పి పోస్టు లకు కౌన్సెలింగ్ నిర్వహించింది. ఇందులో ఖాళీల జాబితాను నోటీస్‌లో పెట్టకుండా, సెల్ మెస్సేజ్‌ల రూపంలో ఉద్యోగార్థులకు సమాచారం పంపిస్తూ స్టాఫ్‌నర్స్ పోస్టింగ్స్ వ్యవహారం నడుస్తుండడంపై పెద్దఎత్తున విమర్శలు ఉన్నాయి. ఒకవేళ సెల్‌మెస్సేజ్ చూడని వారి పరిస్థితేమిటనే వాదన వినిపిస్తోంది. స్టాఫ్‌నర్స్, ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల కౌన్సిలింగ్ ముగిసిన అనంతరం మిగిలిపోయిన ఖాళీలకు 15 రోజుల తర్వాత కౌన్సెలింగ్‌కు పిలవాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. ఇటువంటి నిబంధన ఒకటి ఉందనే గైడ్‌లెన్స్ విస్మరించి ఇష్టా రాజ్యంగా పోస్టింగ్ వ్యవహారం సాగుతుండడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది. కౌన్సెలింగ్ ముగిసిన వారం రోజుల వ్యవధిలోనే భర్తీకి నోచని ఖాళీలను భర్తీ చేస్తుండడంపై విస్మయాన్ని కలిగిస్తోంది. 15 రోజుల గడువు ముగిసిన అనంతరం మొదటి విడత కౌన్సెలింగ్‌కు హాజరుకాని వారి పూర్తిస్థాయి వివరాలు అందు బాటులోకి వచ్చే అవకాశం ఉండడంతో ఉద్యోగార్థులకు ఖాళీల పట్ల స్పష్టత లభించ నుందనే వాదన వినిపిస్తోంది. రెండవ విడత కౌన్సిలింగ్‌లో ఉద్యోగార్థులకు తమకు అందుబాటులోని ఖాళీలను ఎంపిక చేసు కునే వెసులుబాటు లభించేది. కానీ ఆర్‌డి కార్యాలయం ఉన్నతాధికారుల ఆదేశాల పేరుతో స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీ వ్యవ హారాన్ని ఇష్టారాజ్యంగా నిర్వహిస్తుండడంపై విమర్శల వర్షం కురుస్తోంది. రెండవ విడత కౌన్సిలింగ్‌కు హాజరయ్యే ఉద్యోగార్థులు ఖాళీల వివ రాలు తెలియక పోవడంతో ఆప్షన్స్ ఎంపికలో గందరగోళం నెలకొంది. దీనికితోడు స్టాఫ్‌నర్స్ పోస్టింగ్స్ ఉత్తర్వులపై డిప్యూటీ డైరెక్టర్ సంతకం చేయాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. కానీ సూప రింటెం డెంట్ స్థాయి అధికారి సంతకాలతో పోస్టింగ్స్ వ్యవహారం సాగుతుండడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలాఉండగా ఖాళీల గుర్తింపలోనూ గందరగోళమే నడు స్తోందనే వాదన వినిపిస్తోంది. ఇందుకు ఉదా హరణ నంద్యాల జిల్లాలోని దీపకుంట, కొత్తబురుజు ప్రాంతాల్లో ఖాళీలు లేకపోయినప్ప టికీ ఖాళీలను చూపించి పోస్టింగ్ వ్యవహారం సాగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా స్టాఫ్‌నర్స్ పోస్టింగ్స్ వ్యవ హారంలో రిమ్స్‌లో పని చేస్తున్న ఓ యూనియన్ నాయకుని డిప్యూ టేషన్‌పై నియమించుకుని ఆయన పర్యవేక్షణలో సాగుతున్న స్టాఫ్ నర్స్ పోస్టింగ్ వ్యవ హారం పారదర్శకతను ప్రశ్నార్థకంగా మారు స్తో ందనే వాదన వినిపిస్తోంది. దీనిపై ఫోన్‌లో మెడికల్ అండ్ డైరెక్టర్ రామిరెడ్డిని సంప్రదించగా గైర్హాజరీ పోస్టులను భర్తీ చేసుకునే అవకాశం ఉందని, కానీ నోటీస్‌బోర్డులో ఖాళీల వివరాలను విడుదల చేయాలని, డిప్యూటీ డైరెక్టర్ సంతకాలు చేయడం ప్రొసీజర్‌ను పాటించాలని పేర్కొనడం గమనార్హం.

కౌన్సెలింగ్‌కు హాజరైన స్టాఫ్‌నర్సులు (ఫైల్‌ఫొటో)

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పోస్టింగ్స్

జిల్లాలో స్టాఫ్‌నర్స్, ఎంఎల్‌హెచ్‌పి గైర్హాజరీలకు పోస్టింగ్స్ వ్యవహారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటున్నా.పోస్టింగ్స్ నియామకాల్లో పారదర్శకంగానే వ్యవహరిస్తున్నా.

- డాక్టర్ కోటేశ్వరి, ఆర్‌డి కార్యాలయ ఉన్నతాధికారి. కడప.

ప్రశాంతంగా కానిస్టేబుల్ అర్హత పరీక్షలు

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్‌పి హర్షవర్ధనరాజు
13584 అభ్యర్థులకు గానూ 1542 మంది గైర్హాజరు
మాతృత్వాన్ని చాటుకున్న మహిళా కానిస్టేబుల్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ /మదనపల్లె అర్బన్/ రాయచోటి టౌన్

కానిస్టేబుల్ నియామకపు అర్హత పరీక్షలు అన్నమయ్య జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లాల్లో రాజంపేట, మనదపల్లెలలో డివిజన్లలో నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా రాజంపేట, మదనపల్లిలలో 30 సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాపితంగా 13684 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 12140 పరీక్షలు రాశారు. మదనపల్లిలో 90 శాతం, రాజంపేటలో 85 శాతం మంది హాజరు నమోదైంది.

మనదపల్లె అర్బన్ : అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుతో పరీక్షలు నిర్వహించారు. మదనపల్లె డివిజన్‌లో మొత్తం 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 8946 మంది అభ్యర్థులు గాను 8087 మంది పరీక్షలు రాశారు. 857మంది అభ్యర్థులు గైహాజరైయ్యారని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. పరీక్షా కేంద్రాలను అన్నమయ్య జిల్లా ఎస్‌పి హర్షవర్ధన రాజు తనిఖీ చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతనే వారిని పరీక్ష కేంద్రంలోనికి అనుమతించారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వారికి తగు సహాయం అందజేశారు. పోలీసు కానీ స్టేబుల్ ప్రాథమిక రాత పరీక్ష బందోబస్తు సందర్భంగా ముగ్గురు డిఎస్‌పిలు, నలుగురు సిఐలు, 25 నుంది ఎస్‌ఐలు, 37 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 60 మంది కానిస్టేబుళ్లు, 118 మంది మహిళా పోలీసులు మొత్తం 275 మందిని బందోబస్తు ఏర్పాట్లు కోసం నియమించడం జరిగిందని తెలిపారు.

రాజంపేట అర్బన్: రాజంపేట డివిజన్ పరిధిలో అన్నమాచార్య ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూడు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మాస్ కాపీయింగ్‌కు చోటు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అభ్యర్థులు పరీక్షలు రాశారు. మూడు పరీక్షా కేంద్రంలో మహిళా అభ్యర్థులు 914 మంది, పురుష అభ్యర్థులు 3,824 మంది మొత్తం 4738 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 4053 మంది హాజరయ్యారు. 685 మంది గైర్హాజరయ్యారు. హాజరైన అభ్యర్థుల నిష్పత్తి 85.54 శాతంగా నమోదైంది.

మదనపల్లె : పరీక్షా కేంద్రం వదద్ద పోలీసులకు సూచనలిస్తున్న ఎస్‌పి హర్షవర్ధనరాజు

మాతృత్వాన్ని చాటుకున్న మహిళా కానిస్టేబుల్

తప్పు చేసిన వారిని దారిలో పెట్ట డమే కాదు.. అవసరమైతే ఆకలిగా ఉన్న బిడ్డకు కడుపు నింపే తల్లినవుతానని నిరూపించింది ఓ మహిళా కానిస్టేబుల్. ఆకలిగా ఉన్న ఓ అభ్యర్థి బిడ్డకు పాలిచ్చి లాలించి నిద్ర పుచ్చింది. వివరాలు.. రాజంపేట అన్నమాచార్య కలాశాలలో ఆదివారం కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు ఓ తల్లి తన 4 నెలల బిడ్డతో హాజైంది. పసికందును తన తల్లి, భర్తకు అప్పగించి పరీక్ష రాసేందుకు కేంద్రానికి వెళ్లింది. పరీక్ష ప్రారంభమైన అరగంట నుంచి బాబు ఏడు అందుకున్నాడు. అమ్మమ్మ, తండ్రి ఎంత లాలించినా ఏడుపు ఆపలేదు. ఇదంతా గమనిస్తూ అక్కడే విధులు నిర్వహిస్తున్న బాలింత అయిన మన్నూరు మహిళా కానిస్టేబుల్ అమరావతి ప్రేమగా దగ్గరకు తీసుకుని పాలిచ్చి లాలించి నిద్రపుచ్చింది. ఈ దృశ్యాన్ని చూసిన అక్కడే విధుల్లో ఉన్న పోలీస అధికారులు, సిబ్బంది మహిళా కానిస్టేబుల్ అమ్మతనాన్ని శ్లాఘించారు. ఆమె మాతృత్వానికి అభ్యర్థి భర్త, తల్లి కృతజ్ఞతలు తెలియజేశారు.

బిడ్డను లాలిస్తున్న కానిస్టేబుల్ అమరావతి

శాస్త్రీయ ప్రచారం అవసరం

మాజీ ఎంఎల్‌సి డాక్టర్ గేయానంద్

ముగిసిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

జెవివి శాస్త్రీయ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎంఎల్‌సి డాక్టర్ గేయానంద్ అన్నారు. ఈ ఏడాది యుఎన్ఓ మిల్లెట్ ఏడాదిగా ప్రకటించిందని చెప్పారు. ఆదివారం జయరాజ్ గార్డన్‌లో రాష్ట్ర చెకుముకి సైన్స్ సంబరాలు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఇలాంటి సైన్స్ సంబరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు మరింత భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జెవివి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రాహుల్, మురళీధర్ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా శాస్త్రీయ ఆలోచన విధానాలపై జెవివి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కడపలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 45 టీముల నుంచి 150 మంది విద్యార్థులు భాగస్వాములయ్యారని తెలిపారు. మూఢనమ్మకాల నుంచి ప్రజలను దూరం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు సైన్స్ కార్యకర్తలు 110 మంది, సైంటిస్టులు, ప్రొఫెసర్లు 30 మంది, జీవీవీ కార్యకర్తలు 70 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారని చెప్పారు. మొదటిరోజు రాష్ట్ర నుంచి వచ్చిన విద్యార్థులకు క్విజ్ పోటీలు, విజువల్ రౌండ్స్, మీట్ ద సైంటిస్ట్, సాంస్కృతి కార్యక్రమాలు, రెండవ రోజు రాత పరీక్ష, రౌండ్ నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బి. వెంకటసుబ్బయ్య, ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. శ్రీనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు, రాష్ట్ర కార్యదర్శి కుర్ర రామారావు, నాయకులు రామారావు, త్రిమూర్తులు, ఎ.డి.దేవదత్తం, కె.శ్రీనివాసులు, సరస్వతి, మాదాల రాము, జిలానిబాష, జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య, పద్మావతి, రంగనాయకులు, మురళీగుప్తా, సమీర్ బాష, సుబ్రహ్మణ్యం, యువ నాయకులు డేవిడ్, మహేష్, దాతలు డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, నారాయణరెడ్డి, బాల ఎల్లారెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ, కడప, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు మహేష్‌బాబు, ప్రకాశ్‌రెడ్డి, సమతా కన్వీనర్ సరస్వతి, పద్మావతి, కామేశ్వరమ్మ, తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గేయానంద్

వైద్యశిబిరాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రామాపురం

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని కుమ్మరపల్లె గ్రామ పంచాయతీ కేంద్రంలో మాజీ సర్పంచ్ సదిపిరాళ్ల రామ్ బసిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమంటూ నిర్వాహకులు రామ్ బసిరెడ్డిని అభినందించారు. రాయచోటి కి చెందిన జనతా ఆసుపత్రి వైద్యులు మడితాటి నాగిరెడ్డి బృందం రోగులకు వైద్య సేవలు అందించారు. అదే గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త తాతిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాలికి శస్త్ర చికిత్సచేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయన వెంట వైఎస్ఆర్ సిపి నాయకులు ఖాదరవల్లి జయరాంరెడ్డి జమాల్‌వల్లి, గురుస్వామి, షఫీ, చంద్ర పాల్గొన్నారు

గ్రామ రెవెన్యూ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - రాయచోటి

గ్రామ రెవెన్యూ సంఘం నూతన కమిటీని ఆదివారం పట్టణంలోని రాజు పాఠశాలలో ఎన్నుకున్నారు. జిల్లా గ్రామ రెవెన్యూ అధ్యక్షులుగా జి. రమేష్‌ను, గౌరవాధ్యక్షులుగా పి. లక్ష్మినారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రామ రెవెన్యూ అధ్యక్షుడుగా ఎన్నుకున్న ఉద్యోగస్తులు అందరికీ కృతజ్ఞతలు తెలిజేయశారు. ఏ సమ్య వచ్చినా తమకు రావాల్సిన డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని చెప్పారు. రెవిన్యూ శాఖలో ఉన్న పత్తి ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా ముందు ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ అధ్యక్షులు బి సుధాకర్, ఉప అధ్యక్షులు సురేష్ రెడ్డి మొత్తం 24 మందిని జిల్లా కమిటీ లో ఎన్నుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మండలాల గ్రామ రెవెన్యూ అధికారులందరూ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలి

- కలెక్టర్ గిరీష పిఎస్

ప్రజాశక్తి - రాయచోటి

ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలని అధికారులను కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశించారు. ఆదివారం రాయచోటి అర్బన్ పరిధిలోని నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ లేఅవుట్‌లో నిర్వహిస్తున్న ఇళ్ల నిర్మాణాలను ఆదివారం కలెక్టర్ స్వయంగా ద్విచక్ర వాహనంపై వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ లేఔట్‌లో నిల్వ ఉంచిన సిమెంట్ గోదాం, ఇతర సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఎన్ని బస్తాల సిమెంట్ నిల్వ ఉంది,ఇంకా ఎంత ఇండెంట్ పెట్టారు, వంటి వివరాలను హౌసింగ్ పీడీని అడిగి తెలుసుకున్నారు. నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ లేఔట్‌లో 6420 ఇళ్ల నిర్మాణంలో బిబిఎల్ దశలో 1864 ఇళ్లు, బిఎల్ 3175, ఆర్ ఎల్ 260, ఆర్ సి 473, ఇంకా మిగిలిన దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక వస్తుందా లేదా అడిగి తెలుసుకున్నారు. బిల్లుల మంజూరు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఇంజనీర్ అసిస్టెంట్లను కలెక్టర్ హెచ్చరించారు. ఆర్ఎల్ స్టేజీలో ఉన్న ఇళ్లన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫైనల్ స్టేజ్‌లో 150 ఉన్నాయని, వాటి పూర్తి కోసం మెప్మా అధికారులు లబ్ధిదారులకు రుణం ఇప్పించాలన్నారు. ప్రతి శనివారమూ లేవుట్ విజిట్ చేస్తానని, పురోగతి కనిపించకపోతే మాత్రం వేటు తప్పదని ఇంజినీర్ అసిస్టెంట్లను కలెక్టర్ హెచ్చరించారు. అందులో భాగంగా కలెక్టర్ ద్విచక్ర వాహనంలో ఇళ్ల నిర్మాణాలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, హౌసింగ్ పీడీ శివయ్య, ఇతర శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాడెంట్

ఆలిండియా టోర్నమెంట్‌కు 'జ్ఞానాంబికా' విద్యార్థులు

ప్రజాశక్తి-మనదపల్లె అర్బన్

ఇటీవల ఎస్‌వి యూనివర్శిటీలో నిర్వహించిన బాల్ బాడ్మింటన్ పోటీల్లో మదనపల్లె జ్ఞానాంబికా విద్యార్థులు విజేతలుగా నిలిచి వారిలో ముగ్గురు ఆలిండియా టోర్నమెంట్‌కు ఎంపికయ్యారని కరెస్పాండంట్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముగ్గురు విద్యార్థులు ఎమ్. చంద్రకళ, పి.ప్రతిభ, కె. హరి ఎంపిక కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. వీరు ముగ్గురు అల్ ఇండియా యూని వర్సిటీలో జరిగే క్యాంప్‌లో పాల్గొని ఈ నెల 27న చెన్నైలో నిర్వహించబోయే బి.ఎన్.అబ్దుల్ రెహమాన్ క్రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ టోర్నమెంట్‌లో తలపడతారన్నారు. టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెట్ గురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి, పీడీ శరత్ అభినందించారు.

'గ్రంధ అధ్యయనం దీపదారి వంటింది'

మదనపల్లె అర్బన్ : సాహితీ రంగంలోనికి నూతనంగా ప్రవేశించే వారికి గ్రంధ అధ్యయనం దీపదారి వంటిదని కథ ,నవలా రచయిత టిఎస్ఎ కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లె ప్రశాంత్ నగర్‌లోని జ్ఞానోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల మీటింగ్ హాలులో ప్రఖ్యాత వాస్తు, జ్యోతిష్య పండితులు విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులైన సుబ్రహ్మణ్యం నాయుడు కుమారుడు కుంటముక్కల మంజు ప్రీతం రచించిన 'తనేగా ప్రాణం' కవితా సంపుటి గ్రంధ ఆవిష్కరణ చేశారు. స్థానిక గ్రంథాలయ అధికారి వసంత అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ఎ కృష్ణమూర్తి నూతన రచయితలు తెలుసుకోవాల్సిన విషయాలను కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో ముని గోపాలకృష్ణ దంపతులు, జోలపాలెం భవాని ప్రసాద్, శకుంతలమ్మ, శ్రీధర్, కొడవటి ప్రభాకర్, కాండ్లమడుగు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

జాతరలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిఐ వరప్రసాద్

గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిఐ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఫిబ్రవరి 22 ,23 తేదీలలో జరగబోవు గంగమ్మజాతర ఏర్పాట్లను ఆదివారం సిఐ వరప్రసాద్, ఎస్ఐ వినోద్ కుమారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జాతరలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని సిఐ తెలిపారు. జాతర ప్రాంగణం శుభ్రం చేయించి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరలో వాహనాలు పార్కింగ్, విద్యుత్తు సౌకర్యం, మంచినీటి సౌకర్యం , చలవ పందిళ్ళ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆలయ సిబ్బంది అంచనాలు వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఇఒ రవీంద్రరాజు, చైర్మన్ నరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

టిడిపి మండల అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని కొత్తపల్లె పంచాయతీ నేరేళ్ళవంకపల్లెకు చెందిన బెల్లం నరసింహారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించి త్వరలోనే పూర్తిస్థాయిలో సంపూర్ణ ఆరోగ్యంగా కోలుకోవా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు సత్యరెడ్డి, సోనిరాజ్, కలిమ్, అమర్నాథ్‌రెడ్డి, మహబూబ్ భాష, వెంకటాద్రి, చెన్నక్రిష్ణరెడ్డి పాల్గొన్నారు

ఎంపీ, ఎమ్మెల్యేలు నమ్మక ద్రోహులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

బ్రిటిష్‌కాలం నుండి ఎంతో ప్రసిద్ధి కలిగి, అన్నమయ్య స్వస్థలానికి కూత వేటు దూరంలో ఉన్న రాజంపేటను జిల్లాకేంద్రంగా కాకుండా ఎంపీ మిథున్‌రెడ్డి అడ్డుకున్నారని జనసేన రాష్ట్రకార్యదర్శి తాతంనాగేంద్ర ఆరోపించారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రజలను నమ్మించి మోసం చేశారని అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కొక్క కార్యా లయం తరలి వెళుతుంటే చోద్యం చూస్తున్నారని, ప్రజలు ఈ ఇద్దరి ఎమ్మెల్యే లకు, ఎంపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రాయచోటి ప్రజ లకు మేము వ్యతిరేకం కాదని, మౌలికవసతులు కూడా లేని రాయచోటిని జిల్లా కేంద్రంగా శ్రీకాంత్ రెడ్డి సాధిస్తే, ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు చేతగాని వారిలా చరిత్రలో నిలిచి పోయారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కారుమంచి సంయుక్త, పగడాల వెంకటేశ్, వరికూటి నాగరాజు, అంకిశెట్టి మణి, దాసరి వీరేంద్ర, మల్లెల శివ పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్

ప్రజాశక్తి-నందలూరు

నందలూరురైల్వే కేంద్రంలోని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో ఈనెల 23, 24, 25వ తేదీలలో షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటును నిర్వహించనున్నట్లు స్థానిక మజ్దూర్ యూనియన్ సెక్రెటరీ కొనిశెట్టి విశ్వనాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి సౌజన్యంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.10వేలు, రూ.7వేలు, రూ.4వేలును విజేతలకు అందచేస్తామన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కొత్త మోటర్లను ఏర్పాటు చేయిస్తున్న సర్పంచ్ ఈశ్వరయ్య

గ్రామాభివృద్ధే తన లక్ష్యమని ఊటుకూరు సర్పంచ్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఊటుకూరు గ్రామపంచాయతీలో గల వెంకట రాజంపేటలో గత కొంత కాలంగా మోటారు పని చేయక ప్రజలు నీటి సమస్యతో అలమటిస్తున్నారు. గ్రామ పంచాయతీలో నిధులు లేక పోయినా తన సొంత నిధులు ఖర్చుచేసి వెంకట రాజంపేట గ్రామంలో ఆదివారం రెండు కొత్త మోటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆశయాలు నచ్చి రాజకీయాల్లోకి వచ్చానని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకెళతానని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులకు రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి పాద యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలను సజావుగా కొనసాగిస్తున్నారని అన్నారు. సంక్షేమపథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి బాలకుమార్, స్థానిక నాయకుల సహకారంతో గ్రామపంచాయతీలో నీరు, పారిశుధ్యం, మౌలికవసతుల కల్పనలో రాజీలేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ సహాయకులు వెంకటయ్య పాల్గొన్నారు.

నేడు యథావిధిగా ' స్పందన '

రాయచోటి : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుండి స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి, జిల్లాకేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గిరీష ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఆర్.ఓ.సి.నెం. 1146/A1/2011

బహిరంగ వేలము ప్రకటన

మదనపల్లె పురపాలక సంఘము
తేది : 21-01-2023

మదనపల్లె పురపాలక సంఘములోని దిగువ తెలిపిన షాపు రూములకు తేది 28-01-2023 శనివారము ఉ॥ 11-00 గం॥కు పురపాలక కార్యాలయములోని కౌన్సిలు హాలు నందు కమీషనరు వారిచే లేక కమీషనరు వారిచే అనుమతి పొందిన అధీకృత అధికారిచే గాని మూడు (3) సంవత్సరముల కాలపరిధికి బహిరంగ వేలము నిర్వహించబడును.

వ.సం.	ఏరియా	ఖాళీగా ఉన్నషాపురూముల నెంబర్లు
1	జే.కే. వీధి	27, 28, 28A, 29, 29A, 30, 32A (ST), 34, 39
2	చిత్తూరు బస్టాండు	18, 19, 20, 22(SC), 24, 25(ST), 26, 27(SC), 28, 29, 30 Toilet Rooms
3	బెంగళూరు బస్టాండు	16, 34 (SC), 35, 35A, 36, 36A, 39A, 40(SC), 46A (SC), 47(ST), 47A (ST)
4	కో -అఫ్ కాలనీ	5 (SC), 9 (ST)
5	ముగ్గురాళ్ళవంక	34, 37, 38, 41, 53, 62 (SC), 63
6	సుభాష్ రోడ్డు	1

సదరు షాపు రూముల వేలము నందు పాల్గొనదలచిన వారు, షాపు రూములను ముందుగా చూసుకొని తెలుసుకొనగలరు. వేలము నందు పాల్గొనదలచిన వారు రూ. 25,000/- లకు సాల్వెన్సి సర్టిఫికెటును మరియు రూ.15,000/- లకు ధరావత్తును, కమీషనరు వారి పేరుపై డిమాండు డ్రాఫ్టును (చెక్కులు తీసుకోబడవు) తేది 25-01-2023 లోపల తప్పక సమర్పించవలెను. సాల్వెన్సి సర్టిఫికెటును మరియు ధరావత్తును చెల్లించిన వారు మాత్రమే వేలము పాటలో పాల్గొనుటకు అర్హులు, ఇతరులు వేలము నందు కూర్చొనుటకు అనర్హులు. వేలము పాటలో ఉత్తీర్ణులైన హెచ్చు పాటదారుల తమ హెచ్చు పాట మొత్తమును వేలము రోజే పురపాలక సంఘ కార్యాలయపు ఖజానా నందు తప్పక చెల్లించవలెను. లేనియెడల అనర్హులుగా ప్రకటించే అధికారము కమీషనరు వారికి కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళలయందు రెవెన్యూ అధికారి వారిని కాని లేక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వారిని కానీ లేక A1 వారిని సంప్రదించవచ్చును.

గమనిక : పురపాలక సంఘమునకు ఏవైనా పన్నులు బకాయి ఉన్నయెడల వారు వేలము నందు పాల్గొనుటకు అనర్హులు.

కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము

ఉప్పరపల్లిలో ప్రబలుతున్న విషజ్వరాలు

కన్నెత్తి చూడని వైద్యాధికారులు..ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆర్.ఉప్పరపల్లి గ్రామంలో విషజ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. జలుబు, ఒకరిద్దరూ మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి విషజ్వరాల బారిన పడి అనారోగ్య పాలవుతున్నారు. గ్రామంలో విషజ్వరాలు ప్రబలుతున్నా మా గ్రామం వైపు ఏ వైద్యాధికారి చూడడం లేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల వివరాల మేరకు గత వారం రోజుల నుంచి ఒక్కరోజు మాత్రమే ఎఎన్ఎం వచ్చి ఏమైనా అవసరం ఉంటే మందులు ఇస్తామని తెలిపిందని అన్నారు. నిత్యం గ్రామాలలో పర్యటించాల్సిన ఎఎన్ఎంలు కూడా గ్రామాలలో కనిపించడం లేదని విష జ్వరాల బారిన పడ్డ ప్రజలు పేర్కొన్నారు. గత వారం రోజుల నుంచి ప్రతి ఇంటిలోనూ ఇద్దరికి, ముగ్గురికి విషజ్వరాలు ప్రబలుతున్నా వైద్యాధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వేలాది రూపాయలు ప్రయివేట్ ఆస్పత్రులకు వెచ్చించి వైద్యం చేసుకునే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఓట్ల కోసం అయితే రాజకీయనాయకులు పరుగులు పెడుతున్నారని, సమస్యలు వచ్చినప్పుడు ఏ ఒక్కరూ తమ గ్రామంవైపు చూడటం లేదని

విషజ్వరం బారిన పడిన అక్కా, తమ్ముడు

జ్వరంతో బాధపడుతున్న బాలురు

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వైద్య ఆరోగ్య సేవలు ప్రతి మారుమూల గ్రామాలకు అందాలని చెబుతున్నప్పటికీ ఆ దిశగా మా గ్రామంలో వైద్యసేవలు అందడం లేదని చెబుతున్నారు. నిరుపేదలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమని సీఎం చెబుతున్నా వినే అధికారి ఎవరూ లేరని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. కరోనా నాల్గవ దశ ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు విష జ్వరాలతో మంచాన బారిన పట్టినా ఎందుకు తమ గ్రామం వైపు వైద్యాధికారులు చూడటం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల వైద్యాధికారులు, సంబంధిత అధికారులు స్పందించి విషజ్వరాలపట్ల స్పందించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీలేరు సిఐ మోహన్ రెడ్డి

ట్రాఫిక్ నియమాలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి-కలకడ

ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కలకడ సిఐ నాగేంద్ర సూచించారు.మండల కేంద్రమైన కలకడల ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి హెల్మెట్ యూనిఫామ్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనముల రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని వాహనములకు సంబంధించిన ఇన్సూరెన్స్ లో కలిగి ఉండాలని తెలియజేశారు. **పీలేరు :** ప్రమాద రహిత ప్రయాణం మన కర్తవ్యంగా పెట్టుకుందామని పీలేరు, వాల్మీకిపురం సిఐలు మోహన్ రెడ్డి, సురేష్ తెలిపారు. 34వ రహదారి భద్రతావారోత్సవాల్లో భాగంగా ఆది వారం స్థానిక ఎంవిఐ కార్యాలయంలో ఆటో, ట్యాక్సీ, ఆర్టీసి డ్రైవర్లకు, ప్రయివేట్ బస్సు డ్రైవర్లకు ప్రమాదాల నివారణ, నియంత్రణలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2022వ సంవత్సరంలో 727 ప్రమాదాలు జరిగి 346 మంది మృతిచెందారని చెప్పారు. అందులోనూ 206 ద్విచక్రవాహనాల ప్రమాదాల్లో 188 మంది మృతి చెందారని తెలిపారు. అందులోనూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారే మృతుల్లో ఉన్నారని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ముఖ్యంగా మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలు కూడా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. విధులకు హాజరయ్యే డ్రైవర్లు మానసిక ప్రశాంతత, ఏకాగ్రతతో ఉండాలని సూచించారు. డ్రైవర్లు ప్రతి ఒక్కరూ విధిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిసి డిఎం బండ్ల కుమార్, గ్యారేజ్ ఎంఎఫ్ హరినాథరెడ్డి, ఎంవిఐ విజయకుమారి పాల్గొన్నారు.

అర్చకత్వ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -లక్కిరెడ్డిపల్లె

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ దేవతా దేవస్థానం అర్చకత్వం చెల్లు వంశీయులు అయిన చెల్లు గంగన్న కుటుంబ సభ్యులు నిర్వహించారు. వీరి అర్చకత్వ నిర్వహణ బాధ్యత ముగియడంతో ఆదివారం నుండి సంవత్సరానికి కాలానికి ఆదిమూలం వంశీయులు అయిన ఆదిమూలం చిన్నప్ప కుటుంబ సభ్యులకు అర్చకత్వ భాధ్యతలు స్వీకరించారు. గంగమ్మ దేవస్థానం అర్చకత్వం బాధ్యతలు చెల్లు గంగన్న, చెల్లు నారాయణ, అదిమూలం చిన్నప్ప కుటుంబీకులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఆలయచైర్మన్ సామాల నరసింహారెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి సి.రవీంద్రరాజు, సిఐ వరప్రసాద్, ఎస్ఐ వినోద్ కుమార్ ఆద్వర్యంలో అర్చక బాధ్యతలు అప్పగించారు. గొల్లపల్లి గ్రామంలో చెల్లు వంశీయులు చెల్లు గంగన్న దేవరింటిలో ఉన్న అమ్మవారికి పార్వేట ఉత్సవంలో బాగంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి గంగరాజు, డియల్‌డిఒ వెంకటసుబ్బయ్య, బాలసుబ్రమణ్యం, యన్.శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

సప్పలమ్మకు బోనాలు సమర్పణ

చిన్నమండెం : మండలంలోని మల్లూరుగ్రామం కొత్తపేటలో ఆదివారం గ్రామదేవత సప్పలమ్మకు మంగళ వాయిద్యాలు, మేళతాళాలతో బాణాసంచా పేలుస్తూ గ్రామస్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంఘాన్ని బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సంఘమును బలోపేతం చేద్దామని జిల్లా అధ్యక్షులు యర్రపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లి రోడ్డులోని తమ కార్యాలయంలో ఉద్యోగస్తులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయుట కొరకు అన్ని తాలూకాల పరిధిలో సభ్యత్వ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలిన్నారు. గత వారంరోజులుగా రాష్ట్ర సంఘంపైవస్తున్న విమర్శలపై అన్ని తాలూకాల పరిధిలో తగిన విధంగా స్పందించాలని సూచించారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఏలాంటి కార్యక్రమం చేపట్టాదానికైనా ముందుం టామని ఏకాగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి గురుప్రసాద్, కోశాధికారి యం.సుధాకర్ రాజు, ఉపాధ్యక్షులు యం.రెడ్డినాయక్, శివరామిరెడ్డి, కె.కృష్ణవేణి, రాయచోటి తాలూకా అధ్యక్షులు సాయికుమార్, కార్యదర్శి డి.సుజిత్, కోశాధికారి యం. సురేష్ బాబు, ఉపాధ్యక్షులు కె.కవిత, సంయుక్త కార్యదర్శి కె.సదాశివారెడ్డి, కె. కవిత, కె.సావిత్రి, పీలేరు తాలూకా అధ్యక్షులు ఎ.పురుషోత్తం, వాయల్పాడు తాలూకా కార్యదర్శి జె. సుధాకర్, మదనపల్లి తాలూకా కార్యదర్శి ర్. శివరాం ప్రసాద్, లక్కిరెడ్డిపల్లె తాలూకా అధ్యక్షులు తిమ్మారెడ్డి, కార్యదర్శి దేవేంద్రరెడ్డి, పెన్షనర్స్ సంఘంఅధ్యక్షులు రాజా, జయరామచంద్ర పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్రాకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫిష్‌ఆంధ్రా, ఫిట్‌ఆంధ్రా అనే డొమెస్టిక్ మార్కెట్ ప్రమోషన్ స్కీంకు దరఖాస్తు చేసుకోవాలని వెలుగు ఎపిఎం లక్ష్మణ్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఇందులో రూ.10 లక్షలు, రూ.20లక్షలు, రూ.50లక్షల విలువతో యూనిట్ ఏర్పాటు చేసుకోవచ్చని, ప్రభుత్వం దీనికి 40 శాతం సబ్సిడీ ఇస్తుందని పేర్కొన్నారు. వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా లబ్ధిదారుల్లో ఎవరికైనా ఆసక్తి ఉంటే వారు వెంటనే ప్రపోజల్స్ సిద్ధం చేసి జిల్లాలోని పీడీకి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బ్యాంకు రుణం ద్వారా యూనిట్ ఏర్పాటు చేయించడం జరుగుతుందని తెలిపారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - కడప

బాల్యం భవిష్యత్తు బాగుండాలని, చిన్న వయసు నుంచి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పాస్టర్ పి. మహేష్ సూచించారు. ఆదివారం స్థానిక 48వ డివిజన్ కృపా కాలనీలో గల న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లలకు మంచి మాటలు తెలియజేసే ఆధ్యాత్మిక గ్రంథాలను పాస్టర్ పి. మహేష్, సిస్టర్ శాంతమ్మ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి.రవితేజ, లీలావతి, రోజా, ఏ.అగస్టిన్, శాంతిరాజు, దావీదు, భారతి, చిరంజీవి, అమృత, ప్రజలు పాల్గొన్నారు.

బౌద్ధమే సరైన మార్గదర్శి

ప్రజాశక్తి - కడప అర్బన్

బౌద్ధమే సమాజానికి సరైన మార్గదర్శి అని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సొసైటీ కన్వీనర్ బండి ప్రసాద్ అధ్యక్షతన 'బౌద్ధం నేటి ఆవశ్యకత'అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ బౌద్ధం భారత దేశంలో నుంచి ఇతర దేశాలకు పారిపోయేటట్లు చేయడంతో దేశం తన ఆత్మను కోల్పోయిందని ప్రముఖ రచయిత గురజాడ అప్పారావు అన్నారని చెప్పారు. బౌద్ధానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తిరిగి పునరుజ్జీవింప చేశారని పేర్కొన్నారు. బుద్ధుడు ఒక సామాజిక విప్లవకారుడని సమాజంలో ఉన్న కుల వ్యవస్థను ధ్వంసం చేశాడని, అది గిట్టని వారు బౌద్ధాన్ని నాశనం చేసి తిరిగి వర్ణ వ్యవస్థను తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిళ్లా కుమారస్వామి మాట్లాడుతూ తాను కనుగొన్న సత్యాన్ని ఆచరించడమే ధర్మమని బుద్ధుడు పేర్కొన్నారని చెప్పారు. ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రాచీనం కాలంలో బౌద్ధం ఎంతో గణనీయమైన పాత్ర వహించిందని మన పాఠ్య గ్రంథాలలో ఎక్కడ ప్రస్తావనలేని పేర్కొన్నారు. డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ బౌద్ధాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవాలంటే లక్ష్మీనరసు రాసిన బౌద్ధ సారం గ్రంథం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఇఇ గురప్ప, మాజీ ఇడి జి.గోపాల్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు రఘునాథరెడ్డి, సిపిఎం నాయకులు నారాయణ, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి.ప్రసాద్‌రావు, నాయకులు నాగార్జునరెడ్డి, బాబు, రాజేశ్వరమ్మ, శివారెడ్డి, స్వతంత్ర బాబు, రామసుబ్బయ్య, అజయ్‌బాబు, వినోద్, స్పిరిట్స్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశోధనాత్మక పేర్ల నిఘంటవు వాల్మీకి రామాయణం

కడప అర్బన్ :డాక్టర్ వేమిరెడ్డి సులోచనాదేవి అనేక రామాయణాలను, ఇతర గ్రంథాలను లోతుగా అధ్యయనం చేసి ఆంగ్లంలో రచించిన పరిశోధనత్మాక పేర్ల నిఘంటవు ' ఎ కంపెండియమ్ ఆఫ్ నేమ్స్ ఇన్ ది వాల్మీకి రామణ' అని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మధురాంతకం నరేంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఐఎంఎ హాలులో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ, మహాభారతాలు మనకు చాలా దగ్గరైననవి తెలిపారు. వాటి ప్రభావం మన మీద చాలా ఉంటుందని చెప్పారు. వైద్య వృత్తికి అంకితమైన డాక్టర్ సులోచనాదేవి సాహిత్యంపై దృష్టి సారించి నామ నిఘంటువును రచించడం అభినందనీయమన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ మాట్లాడుతూ రామయణంలోని పాత్రలను, నదులను, నగరాలను, ముఖ్య సంఘటనలను వివరించండంతో పాటు ఆయా నగరాలను ఇప్పుడు ఏ పేర్లతో పిలుస్తుంది, అవి ఎక్కడ ఉన్నాయి అనే విషయాలను తెలియజేశారన్నారు. పుత్తా పుల్లారెడ్డి మాట్లాడుతూ తాను రచించిన ఆంధ్ర మహాభారత నామసర్వస్వాన్ని మొట్టమొదట ఆంగ్లీకరించడంతో డాక్టర్ సులోచనాదేవి నామ నిఘంటు రచనకు పూనుకున్నారని పేర్కొన్నారు. అనంతరం అతిథులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గండ్లూరు నారాయణరావు, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎ.ఎస్ ఫరూక్, డాక్టర్ పుత్తా బాలిరెడ్డి, రచయిత్రి కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు, మిత్రులు, పలువురు డాక్టర్లు, సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I Poleplli Geetha (Old Name) residing at plot no. 407, Spring Field Apartment, Reddappa Naidu Colony, Madanapalli Town and Post, Annamayya (Dist) AP. Pin - 517 325. Here by declare that my name was changed.
POLEPALLE SRIDHAR GEETHA RANI
(new name)

మౌలిక సదుపాయాలకు పెద్దపీట

ప్రజాశక్తి-మదనపల్లె

వార్డు ప్రజల శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు మదనపల్లె మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ షేక్‌షబానా, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ ఎస్ఎ.కరీముల్లా స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ సిబ్బంది, కార్మికులచేత వార్డు పరిధిలోని తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకులను, మురుగునీటి కాలువలను శుభ్రంచేయించి, శానిటేషన్ చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షబానా మాట్లాడుతూ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తు న్నామన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపీ పెద్దిరెడ్డిమిథున్ రెడ్డిలు నిధులు మంజూరు చేయడంతో వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీలు, కొత్త పైపులైన్ నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు.

టిడిపి కార్యకర్తలతో శ్రీరామినేని జయరాంనాయుడు

టిడిపికి పూర్వవైభవం తీసుకురావాలి

ప్రజాశక్తి-మదనపల్లి

నియోజకవర్గంలో టిడిపికి పూర్వవైభవం తీసు కొచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామనేని జయ రాంనాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం రామసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఊలపాడు పంచాయతి దిన్నెపల్లి గ్రామంలో టిడిపి నాయకులు కృష్ణంరాజు స్వగృహంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో నియోజకవర్గంలో టిడిపిని గెలిపించి మదనపల్లె కంచుకోటకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతికార్యకర్త కృషిచేయాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని అధికారంలోకి రావడం ద్వారానే రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శివశంకర, కృష్ణంరాజు, సర్పంచ్ ఇంజం వెంకటరమణ, మాజీ ఎంపిటిసిలు చలపతి నాయుడు, నరసింహులు, ఇలియాజ్ బాషా, డాక్టర్ శివ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,యువ నాయకులు నారా లోకేష్ ఈనెల 27వ తేదీన కుప్పం నుండి యువగళం పేరిట చేపట్టనున్న పాదయాత్ర చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని శ్రీరామినేని జయరామ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం కుప్పం టిడిపి కార్యాలయంలోనారా లోకేష్ పాదయాత్ర యువగళం పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 400 రోజులపాటు 4000 కిలోమీటర్లు ఈ పాద యాత్ర సాగనున్నదన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ పాద యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. **కలికిరి:** టిడిపి పధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువ గలం పాదయాత్ర ను జయప్రదం చేయాలని టిడిపి నాయకులు ధరణి హోటల్ వద్ద యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మల్రెడ్డి, సహదేవ రెడ్డి, సత్యారెడ్డి, ఎర్రంరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి హనీఫ్ నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు అగస్త్రీశ్వర్, మండల ఎస్‌టి సెల్ నాయకులు శ్రీనివాస్ వర్మ, అఫ్రోజ్ భాష, జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని కోసవారిపల్లిలో వెలసిన ప్రసన్న వెంకట రమణ స్వామి ఆలయంలో రెండవ రోజు ఆదివారం ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవం నిర్వహించారు. ఆలయ సూపరెంటెడ్ మునిచంగల్ రాయుడు ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణ ప్రసాద్ బట్టర్, రాఘవేంద్ర , రమేష్ బాబులు సాంప్రదాయ బద్దంగా, శాస్రోతంగా ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రికి స్వామివారిని పల్లకిలో అలంకరించి పల్లకి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరికథ, సంగీతం, భజన కార్యక్రమాలు భక్తులను అలరింపచేశాయి.

నాలుగు రోజులుగా నడిరోడ్డుపైనే ద్విచక్ర వాహనం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రోడ్డుపై ఉన్న హొండా ద్విచక్ర వాహనం

మండల కేంద్రమైన లక్కి రెడ్డిపల్లిలోని లక్కిరెడ్డిపల్లె బైపాస్ విజ్ఞాన్ స్కూల్ వద్దమిషన్ సమీపంలో హొండా ద్విచక్ర వాహనం గత నాలుగు రోజులుగా నడిరోడ్డు పైనే ఉంది. ఈ బైక్ గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎపి 39డి, హెచ్,1327 నంబర్ గల హీరో హొండా బైక్ రోడ్డుపైనే వుంది. ఈ బైకు నడిరోడ్డుపై ఉండడంతో స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనంపై పోలీసులు విచారించాలని స్థానికులు చెబుతున్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గుర్రంకొండ

మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో వెలసి ఉన్న రెడ్డమ్మ దేవత దేవస్థాన ఆలయ పునర్నిర్మాణమునకు తిరుపతికి చెందిన రెడ్డెప్ప రెడ్డి రూ.50 వేలు విరాళంగా చెక్కు రూపంలో ఆలయ చైర్మన్ నరసింహారెడ్డికి అందించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, అమ్మవారి శేష వస్త్రమును ఇచ్చి అర్చకులు ఆశీర్వాదము అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆలయ చైర్మన్ శ్రీనరసింహారెడ్డి, ఇఒ మంజుల ధన్యవాదాలు తెలిపారు.

క్రైం కార్నర్

ప్రమాదానికిగురైన ఆర్‌టిసి బస్సు

పలువురికి గాయాలు

ప్రజాశక్తి- కలకడ

మోరీని ఢీకొని ప్రమాదానికి గురైన ఆర్‌టిసి బస్సు

ఆర్‌టిసి బస్సు ప్రమాదవశాత్తు మోరిని ఢీకొనడంతో పలువురు ప్రయాణీకులకు గాయాలైన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ చిత్తూరు -కర్నూలు జాతీయ రహదారిపై పోతు వారిపల్లి సమీపంలో రాయచోటి డిపోకు చెందిన ఎపి04 జెడ్ 0286 నెంబర్ గల ఆర్‌టిసి బస్సు ప్రమాదానికి గురై పలువురికి గాయాలైనట్లు తెలిపారు. ఈ బస్సు తిరుపతి నుండి బయలుదేరి రాయచోటి వెళుతుండగా కలకడ సమీపంలో స్థానిక ప్రైవేట్ పెట్రోల్ బంకు వద్ద ఉన్న మోరిని అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్,కండక్టర్‌కు ఒక మహిళకు బలమైన రక్త గాయాలయ్యాయి. మరో 12 మంది గాయపడటంతో వారిని కలకడ, కలికిరి, పీలేరు, కె.విపల్లి, రాయచోటికి 108 వాహనాలలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కలకడ పోలీసులు హుటాహుటిన ప్రమాద స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధురాలిని గాయపరిచిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నిర్లక్ష్యంగా మినీ టిప్పర్ వాహనాన్ని నడిపి వృద్ధురాలని ఢీకొని గాయపరిచిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నిమ్మనపల్లి పంచాయతీ పెద్దమాదిగపల్లెకు చెందిన తుడుంలక్ష్మన్న భార్య తుడుం.చెన్నమ్మ శుక్రవారం నిమ్మనపల్లి బస్టాండ్ నందు నిలబడి ఉండగా ముష్టూరు పంచాయతీ గౌని గారిపల్లెకు చెందిన రాజశేఖర్ మినీ టిప్పర్‌ను కందూరు వైపుగా వేగంగా, నిర్లక్ష్యంగా నడిపి వృద్ధురాలని బలంగా ఢీకొనడంతో ఆమె ఎడమ చేయికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. ప్రస్తుతం వృద్ధురాలు తిరుపతిలోని రుయా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. దీనితో వృద్ధురాలి మనవడైన వేణుగోపాల్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేయగా, వారి ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ రమేష్ బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.